నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

హద్దులు దాటితే కేసులు నమోదు చేస్తాం

● సీఐ బీసన్న

నవతెలంగాణ-నాగర్జునసాగర్

కొత్త సంవత్సర వేడుకలలో హద్దులు దాటి ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని సాగర్ సీఐ బీసన్న హెచ్చరించారు. సోమవారం నాగార్జునసాగర్‌లోని పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరైనా హద్దులు దాటి ప్రవర్తిస్తే వారిపై కేసులు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, త్రిబుల్ రైడింగ్ చేసిన ,ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించిన, తమ వాహనాల తో ప్రజలకు ఇబ్బంది కలిగేలా శబ్దాలు చేస్తూ వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పెద్దవూర, సాగర్ ఎస్సైలు వీరబాబు, సంపత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గుర్రం శకుంతల మృతికి సంతాపం

నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణ ప్రముఖ వ్యాపారి గుర్రం అంతయ్య సతీమణి గుర్రం శకుంతల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేరువేరుగా ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముందు చూపు ఆలోచనతో రాజ్యాంగాన్ని రచించారని ఆ రాజ్యాంగం ప్రకారమే కేంద్ర మంత్రి అమిత్‌షా పదవిలో కొనసాగుతున్నాడని గుర్తుంచుకోవాలన్నారు. .రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, రెమిడాల పరుశు రాములు,రాగిరెడ్డి మంగా రెడ్డి, పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు,కందుకూరి రమేష్, కోడి రెక్క మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి,గోవర్ధనా, అరుణ, ఊర్మిల, డివై ఎఫ్ ఐ కార్యదర్శి పల్లా బిక్షం, పులమ్మ, రాంచంద్రు, దైద దేవయ్య యేసు, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి, భారత రాజ్యాంగం మీద పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర



హోంమంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, బే షరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బండ శ్రీశైలం, నారి ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్ పేరు పెట్టుకోవడం ఒక ప్యాషన్ గా మారిందని దేవుడు పేరును తరచూ పెడితే స్వర్గం ఏడు రేట్లు గ్యారెంటీ అని అమిత్‌షా వ్యాఖ్యానించారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో అణగారిణ వర్గాల హక్కులకై దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయన్నారు. అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పకనే చెప్పారన్నారు. ఈ దుర్మార్గమైన అహంకార చర్యలను దేశ ప్రజలు సమీకరణవాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు , యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , కట్ట లింగస్వామి , గోసుకొండ రాములు, పగిళ్ల మధు, ఎస్ మహేష్ , రమేష్ , ఎర్ర మహేందర్ ఉన్నారు.



క్లాక్‌టవర్ : పార్లమెంట్లో అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండలోని సుభాష్ విగ్రహం దగ్గర ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ వాదులు దళితులు మైనారిటీలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిపై ఆర్ఎస్ఎస్ కొంతమంది అయ్యప్ప స్వాములు దాడి చేసి అవమానించి కాళ్ళు మొక్కించుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నలపరాజు సైదులు, నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, నాయకులు యాదగిరి రెడ్డి, దర్శనం ఎల్లమ్మ , కృష్ణయ్య నరసింహ, తీగల ఎల్లమ్మ జానమ్మ, శంకర్, చంద్రం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా రాజ్యసభ లో మాట్లాడిన కేంద్ర హోం



మంత్రి అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పామనుగుళ్ళ అచ్చాలు, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, మెట్టు నర్సింహ,గుడిసె లక్ష్మి నారాయణ,జిట్ట స్వామి,నకిరేకంటి రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొడ్డు బాబురావు,బెల్లి మల్లేశం,బద్దుల రమేష్ పాల్గొన్నారు.

కేతపల్లి : అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచితవ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విగ్రహం వద్ద అమిత్ షా చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



బొజ్జ చిన్న వెంకులు మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల నాయకులు సుంకరి సత్తయ్య ఒంగూరి వెంకన్న ఆది మల్ల నాగయ్య పెరిక మల్లయ్య నీలం సైదులు చెరుకు రమేష్ కర్ర బాలయ్య గాదె సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నల్ల బ్యాడ్జీలు



ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చెన్నబోయిన నాగమణి, ఎరకల అంజయ్య, ఒంటెపాక కృష్ణ, గింజల లక్ష్మి, పాలడుగు పరమేష్, యానాల వెంకట రంగారెడ్డి, పన్నాల శశికళ, గురుజస్వరూప, బండమీది ఎల్లయ్య ఆదిమల్ల సుధీర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

చండూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి వైదొలగాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, నాయకులుఈరటి వెంకటయ్య, స్వామి, బి. వెంకన్న, రాచమల్ల లక్ష్మయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, బొమ్మరగొని సుమన్,కోట్ల రమేష్, సోము అంజి, నరేష్, నలపరాజు నరసింహ, పాశం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని,



దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు .సోమవారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దేవరకొండ బస్ స్టాండ్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బిజిలి లింగయ్య , నల్ల శ్రీను, బుడిగ వెంకటేష్, పాతర బోయినజ్యోతి ,మైనం నరసింహ ,ఎండి షేక్ ఇక్బాల్ వలి, కావలి నాగభూషణం, ఆర్ బోడియా నాయక్, కన్వర్ సింగ్, సిహెచ్. ముత్తయ్య, సిహెచ్ ఇదయ, ఆర్. శంకర ,ఆర్. గణేష్, కిషన్, గుణమోని ఇద్దయ్య, కానుగు శ్రీరాములు, వై .కృష్ణయ్య కాలువ అంజయ్య, ఎల్లయ్య ,గొడుగు లాలయ, ఇస్తారి, కృష్ణయ్య , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర



హంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఆపార్టీ మండల కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, దండు రవి, బొల్లెదు సైదులు,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు



చేసిన అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి పదవి నుండి వైదొలగాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య,దామెర లక్ష్మిసల్వోజు రామలింగా చారి,అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

ఎజెండా పై చర్చించకుండానే ...

ముగిసిన కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎజెండాపై చర్చ జరగకుండానే ముగిసింది. సోమవారం మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగానే మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా రెండునిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశ ఎజెండాలోని అంశాలను చర్చించి ఆమోదించాలని మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎండీ.ఇలియాస్ కోరారు. ఇదే ఆఖరు సమావేశమని మళ్లీ చర్చించే అవకాశం లేదన్నారు. నాలుగేళ్లుగా అధికారంలో ఉండి మీరేం చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్ ఎండీ.జాని చెప్పడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశం నుండి వెళ్లి పోవడం, వెంటనే కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడా సమావేశం నుండి వెళ్లిపోవడంతో చైర్మెన్ భార్గవ్ వర్గం కాంగ్రెస్ కౌన్సిలర్లు సుమారు 12 మంది మాత్రమే ఉండటంతో ఎలాంటి చర్చ జరగకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టీపీఓ సోమయ్య, టీపీఎస్ అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ జాఫర్ పాల్గొన్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురు అరెస్టు

● వివరాలు వెల్లడించిన సీఐ బీసన్న

నవతెలంగాణ-నాగార్జునసాగర్



వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు నాగార్జునసాగర్ సీఐ బీసన్న తెలిపారు. సోమవారం నాగార్జునసాగర్‌లోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పెద్దవూర మండలం నాయనవాణికుంట గ్రామానికి చెందిన మేకల పవన్ ఈనెల 23వ తేదీన తనకు తెలిసిన వారైనా చింతలపాలెం గ్రామానికి చెందిన భార్యాభర్తల పంచాయితీకి వెళ్లాడు. అదే పంచాయితీలో అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మేకల సతీష్ అతని స్నేహితులు రామకృష్ణ, మోతమారి కోటేష్, కనకరాజు బ్రహ్మయ్య ,దుగ్యాల మహేందర్ కూడా పాల్గొన్నారు. హాలియాలో జరిగిన ఈ పంచాయితీలో మేకల పవన్‌కు మేకల సతీష్‌కు మధ్య చిన్న గొడవ జరిగింది. అనంతరం ఎవరి ఊర్లకు వారు వెళ్లిపోయారు. గొడవను మనసులో పెట్టుకున్న సతీష్ తన స్నేహితులు అంతా కలిసి పవన్ పై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నారు. దాని ప్రకారం అదే రోజు సాయంత్రం వారు ముసలమ్మ చెట్టు వద్దకు ఒక కారులో కర్రలు, బీరు సీసాలతో వచ్చి పవన్‌కు ఫోన్ చేసి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి అతనిని ముసలమ్మ చెట్టు వద్దకు పిలిపించుకున్నారు. పవన్ అక్కడికి చేరుకోగానే ముందస్తు ప్లాన్ ప్రకారం వాళ్లు తెచ్చుకున్న కర్రలతో పవన్ పై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టారు. ఈ సంఘటనలో పవన్ తలకు, రెండు చేతులకు ,కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అది గమనించిన చుట్టుపక్కల వారు విడిపించే ప్రయత్నం చేస్తుండగా సమాచారం అందుకున్న పెద్దవూర ఎస్సై వీరబాబు తన వాహనంలో అక్కడికి చేరుకోగా వారిని చూసి ఐదుగురు వ్యక్తులు అక్కడి నుంచి కర్రలతో కారులో పారిపోయారు . బాధితుడు పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 29వ తేదీన సదరు ఐదుగురు ఆంధ్ర వైపు పారిపోవడానికి వెళు తుండగా సమ్మక్క సారక్క సెంటర్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఒక హోండా సిటీ కారు, ఒక వివో సెల్ ఫోను ,పవన్‌ను కొట్టడానికి ఉపయోగించిన కర్రలను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వ్యక్తులు రౌడీయిజం, గుండాయిజం చెలాయించాలని చూస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దవూర ఎస్సై వీరబాబు, సాగర్ ఎస్సై సంపత్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఆన్‌లైన్ గడువును పొడిగించాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇందిరమ్మ ఇండ్ల ఆన్‌లైన్ గడువును మరో పక్షం రోజులపాటు పొడిగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు ఆన్‌లైన్ చేస్తున్నారని, రూ. 5 లక్షలు, స్థలం లేని వారికి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుల స్వీకరిస్తున్నారని తెలిపారు. తక్కువ గడువు ఇవ్వడం వల్ల చాలామంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారన్నారు.. ప్రధానంగా పండుగలు సెలవులు రావడం వల్ల లబ్దిదారులు ఇండ్ల వద్ద లేకపోవడంతో దరఖాస్తు చేసుకోలేక పోతున్నారన్నారు. దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 31 వరకే విధించడం సరికాదని గడువును మరో పక్షం రోజులపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్దిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిఉంచుకొని కార్యకర్తలు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. జనవరి 5వ తేదీ లోపు సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని సూచించారు. మండల కమిటీ నాయకులు కందుకూరి రమేష్ అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ముడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు చౌగాని సీతారాములు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు హెచ్చరించారు. సోమవారం స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో తమ తమ ఇళ్ళల్లో చేసుకోవాలని కోరారు. 31 రాత్రి నుండి 10 గంటల నుండి పోలీసులు వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు.

నేరాలు అదుపులో....

మిర్యాలగూడ సబ్ డివిజన్లో నేరాలు అదుపులో ఉన్నాయని డిఎస్పి తెలిపారు. సుమారు 91 ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం కేసులు నమోదు చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. 10 గంజాయి కేసులు, పేకాట 34 కేసులు నమోదు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నామని, ధనం కోసం హత్య ఒకటి, దోపిడీ 3, పగలు దొంగతనాలు 21, రాత్రి 38, సాధారణ పశువుల దొంగతనాలు 192 జరగగా వాటిలో సుమారు 5,51,75,000 రూపాయలు కొల్పోగా 2,99,68,600 రూపాయలు రికవరీ చేశామని, చీటింగ్ కేసులు 219 కేసులు, హత్యలు 11, హత్య యత్నం కేసులు14 నమోదు చేశామని తెలిపారు. మొత్తం 792 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో వన్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్లు కోట కరుణాకర్, పి. నాగార్జున, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు



5వ వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కేంద్రంలోని 5వ వార్డు అంగడిపేటలో గత సంవత్సరం నిర్మించిన డ్రైనేజీ మురుగు నీరు బయటకి పోకుండా నిల్వ ఉంటుందని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు లింగస్వామి గౌడ్ సోమవారం మున్సిపల్ కమిషనర్ మున్నిర్ ఆలీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పనస బోయపల్లి సతీష్, విరమల్ల స్వామి, సాయి కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కట్టంగూర్

కట్టంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లగొండ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. సోమవారం పాఠశాలలో లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. రిటైర్డ్ ఎంఈఓ మోహన్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.పాఠశాలకు మరింత సహకారాన్ని అందిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, జానకిరెడ్డి, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి,అలుగుబెల్లి పాపి రెడ్డి,గడ్డం ప్రదీప్ కుమార్ ,యారాల ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

కంటైనర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ -దామరచర్ల



కంటైనర్ లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం దామరచర్ల లో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలం లోని ఇర్కిగూడెం గ్రామానికి పౌరోహితుడు ఇరుగంటి అమర్నాథ్ శాస్త్రి (75) సరుకుల కోసం దామరచర్ల కు సోమవారం వచ్చారు .సరుకులు తీసుకొని రోడ్ దాటుతుండగా కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఆయన్ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో మిర్యాలగూడ కు తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి అతను అప్పటికే చనిపోయి నట్లు నిర్ధారించారు.మృతుని కుమార్తె ఫిర్యాదు మేరకు వాడపల్లి పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

● ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



జిల్లాలో బస్సుల సంఖ్య పెంచాలని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ బస్‌స్టాండ్లో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ అన్ని గ్రామాలకూ బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు స్వాగతిస్తున్నామని కానీ అలాగే జిల్లాలోని ప్రతి గ్రామంలోకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు, వికలాంగులు, గర్భవతులు, మహిళలు చాలా ఇబ్బంది లు పడుతున్నారని, అన్ని గ్రామాలకు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన , జిల్లా కమిటీ సభ్యురాలు మనుల అరుణ,కంచర్ల ఊర్మిళ, ,టౌన్ కమిటీ సభ్యురాలు ఒగోటి పూలమ్మ, మిర్యాలగూడ మండల కార్యదర్శి ధరావత్ మంగ, మండల సభ్యురాలు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రిన్సిపాల్ రాజశేఖర్ దుప్పట్లను అందజేశారు. ఇటీవల సాగర్ బీసీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి విద్యార్థులకు దుప్పట్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం గురుకుల పాఠశాలకు పంపించిన దుప్పట్లను ప్రిన్సిపల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు దుప్పట్లు అందజేసిన ఎమ్మెల్యేకు విద్యార్థుల సిబ్బంది తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటిపి గాయత్రి ,జూనియర్ కళాశాల ఏటిపి గాయత్రి, పీడీలు జ్యోతి, అరుణ, పిఈటి నరసింహ, కాంగ్రెస్ నాయకులు నకరికంటి సైదులు తదితరులు పాల్గొన్నారు

ప్రయివేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

నవతెలంగాణ-మోతె



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రయివేటు పాఠశాలలు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని విమర్శించారు. కోచింగ్ సెంటర్ల పేరుతో విద్యార్థులు తల్లిదండ్రులను వారు దగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో మౌలిక వసతులు కూడా కరువయ్యాని పేర్కొన్నారు. ఒక తరగతి గదిలో 50 నుండి 60 మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్య బోధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మధు రాకేష్ శివ పాల్గొన్నారు.


శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు :ఎస్సై

నవతెలంగాణ-అర్వపల్లి



నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు అసౌకర్యం శాంతి పద్ధతులకు విఘాతం కలిగించవద్దని అర్వపల్లి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరం మొదటి రోజున ఏ కుటుంబం కూడా ఇబ్బందులు పడకూడదని పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసేందుకు అతివేగంగా వాహనాలను నడిపేవారు త్రిబుల్ రైడింగ్ చేసే వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేశారు. మండల కేంద్రంలోని గ్రామాల్లో 31వ తేదీ అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తే వారిపై న్యూసెన్స్ కేసులను నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలిగితే వెంటనే 100 నెంబర్‌కు సమాచారాన్ని అందజేయాలని సూచించారు.

మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలి


సూర్యాపేట

- అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, వామపక్షాల డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట

మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలని, అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలు బాధాకరమని, తక్షణమే అయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సీపీఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, ఎంసిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్నలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన అమిత్ షా దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో వారు మాట్లాడారు. అంబేద్కర్‌పై అమిత్‌షా అహంకార పూరితమైన, తిరస్కార స్వరంతో అమిత్‌షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పిపైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం అంబేద్కర్‌పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై


సూర్యాపేట

బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్నా భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని పేర్కొన్నారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అమిత్ షా, బీజేపీ పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని, ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు , ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు వామపక్ష పార్టీలుఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షుడు సింహాద్రి, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ, దండి ప్రవీణ్, మందడి శ్రీధర్, ఓంకార్, మల్లారెడ్డి, దూదిపాల ప్రవీణ్ వేణు, సీపీఐ పట్టణ నాయకులు గాలి కృష్ణ, ఎంసీపీఐయూ జిల్లా నాయకులు ఏపూరి


కోదాడ రూరల్..

సోమన్న, సీపీఐ(ఎం) నాయకులు వీరబోయిన రవి, ఎం.రాంబాబు, చిన్న పంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాలో, బస్సుల్లో ప్రయాణికులకు బీజేపీ పాసిస్టు విధానాలపై కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను ఉద్దేశించి అవమానించే విధంగా మాట్లాడడం చూస్తే మనువాద సిద్దాంతాన్ని భారత ప్రజల పై రుద్దే ప్రయత్నం బిజెపి చేయటం దారుణమైందని విమర్శించారు. అంబేద్కర్ పేరు ను ఉచ్చరించడమే నేరమన్నట్లుగా బిజెపి మంత్రులు అసహనం వ్యక్తం చేయటం వారి మనువాద వైఖరికి నిదర్శనమన్నారు.అమిత్ షా చేసినా అనుచితా వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా నిరసనలు వెల్లువెత్తాయనీ అయినా బిజెపి వైఖరిలో ప్రాయశ్చిత్తం కనపడడం లేదనీ మండిపడ్డారు. అంతేకాకుండా ప్రతీ పక్షాలపై ఎదురు దాడులు చేయటం అన్యాయము అన్నారు.ఇప్పటికైనా మోడి ప్రభుత్వం స్పందించి కేంద్ర మంత్రి వర్గం నుండి అమిత్ షా ను భర్రఫ్ చేయాలనీ నెమ్మాది డిమాండు చేశారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, శ్రామిక కన్వీనర్ చెరుకు యాక లక్ష్మి, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వీరబోయిన రవి, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఒక్క వంతుల నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి అని వారన్నారు. తక్షణమే అమిత్ షా పార్లమెంటులో గల అంబేద్కర్ విగ్రహం పాదాలకు నమస్కారం చేసి క్షమాపణలు కోరి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి ,సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి, రవి, వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.



మోతె..

మోతె: అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని కోరుతూ సీపీఐ(ఎం) ఇచ్చిన పిలుపుమేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల మాట్లాడిన తీరు అసంబంధంగా ఉన్నాయని విమర్శించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్, చర్లపల్లి


మునగాల..

మల్లయ్య, ఎడమ పద్మ, చర్లపల్లి యాదమ్మ పాల్గొన్నారు.

మునగాల: అంబేద్కర్‌ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఒంటినిండా మనువాదం భావాలను నింపుకొని అంబేత్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మిమండల కమిటీ స భ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వెం కటాద్రి, మల్లారెడ్డి, సైదులు, కిన్నెర వెంకన్న పాల్గొన్నారు.

అర్హులను గుర్తించేందుకే ఇండ్ల సర్వే

- గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్ష పై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకి అవగాహన కల్పించాలి
- పెద్దగట్టు జాతరకు ఏర్పాట్లపై సమీక్ష
- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు అర్హులైన వారిని గుర్తించేందుకే ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టడం జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారులు తప్పకుండా వారానికి రెండు సార్లు సర్వే వివరాలపై సమీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని సూచించారు. ఫిబ్రవరి 2025 గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్షపై అలాగే ట్రైబల్, సాంఘీక సంక్షేమ పాఠశాలలో 6, 7, 8వ తరగతిలలో బ్యాక్ లాక్ ప్రవేశాలకి జరిగే పరీక్షలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. తదుపరి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర ఏర్పాట్లపై వివిధ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో జాతరని విజయవంతం చేయాలని సూచించారు. జాతర కోసం 70 ఎకరాల స్థలం గుర్తించటం జరిగిందని ఆర్డీఓ తెలిపారు. జాతర కి సంబందించిన అన్ని ఏర్పాట్లు సూర్యాపేట ఆర్‌డిఓ సూపర్ వైజ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గుట్టపై భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గుట్టపైన, కింద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా భారీకేడింగ్‌లు, భద్రత ఏర్పాట్లు చేయాలని డీఎస్‌పి రవికి సూచించారు. గుట్ట చుట్టూ గుర్తించిన 70 ఎకరాలలో భక్తులకి ఎలాంటి ఆటంకం లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని అలాగె జనరేటర్స్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. షాప్ లకి, వీధి లైట్లకు వేర్వేరు ఫిడర్స్ ఏర్పాటు చేసి విద్యుత్ నిరంతర సరఫరా చేయాలని అధికారులకి సూచించారు. జాతరలో విధులు నిర్వహించే సిబ్బందికి ఐడి కార్డులు ఇచ్చి హాజరు నమోదు చేసుకోవాలని అధికారులకి తెలిపారు. సమాచార పౌర సంబంధాలశాఖ ద్వారా మీడియా పాయింట్, ఛాయా చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 70 దరఖాస్తులు వచ్చాయని రెవిన్యూ శాఖకి సంబంధించి 27 దరఖాస్తులు, జిల్లాలోని వివిధ ఎంపిడిఓలకి 10 దరఖాస్తులు, డిఆర్‌డిఎకి 8 దరఖాస్తులు, మిగిలిన 25 దరఖాస్తులు వివిధ శాఖలకి వచ్చాయని వాటిని పరిష్కరించుటకి సంబంధిత అధికారులకు పంపించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎ పిడి వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సూర్యాపేట ఆర్‌డిఓ వేణు మాధవ్, డిఎస్‌పి రవి, డియంహెచ్ఓ కోటాచలం, డిఈఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు, సాయిగౌడ్, శ్రీలత పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నవతెలంగాణ-సూర్యపేట రూరల్



మండల పరిధిలోని 11వవార్డు రాయన్నగూడ గ్రామ సమీపంలోగల వికాస్ ఫార్మసుటికల్ కళాశాలలో 2004-2008 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనసభ సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. 20ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థులు అంతా తాము చదువుకున్న వికాస్ ఫార్మసీ కళాశాలలో కలుసుకున్నారు. తమ కళాశాలను పరిసరాలను, తమకు విద్య అభ్యసించిన ఉపాధ్యాయులను చూసి సంతోషించారు. సోమవారం నాడు బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం అభ్యంతరము ఆసక్తికరంగా జరిగింది. ఈ సందర్భంగా 20 ఏళ్ల క్రితం వికాస్ కళాశాలలో బీఫార్మసీ చదివిన విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాలలో బాగా స్థిరపడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఫార్మసీ కళాశాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె రామదాసు మాట్లాడుతూ.. 2004లో సూర్యాపేట పట్టణంలో ప్రారంభించిన వికాస్ బిఫార్మసి కళాశాలలో మొదటి బ్యాచ్‌కి చెందిన 66 మంది బిఫార్మసీ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత పొంది ఉస్మానియా యూనివర్సిటీలో అప్పట్లో రికార్డు నెలకొల్పారని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ సాధినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫస్టు బ్యాచ్ విద్యార్థులు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారిని, ఈరోజు వారంతా వేరే దేశ, విదేశాల్లో స్థిరపడటం కళాశాలకు మరింత గౌరవం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు డాక్టర్ యాదకిరణ్, డాక్టర్ చైతన్య డాక్టర్ రాజా రెడ్డి, షబ్బీర్ శ్రీనివాసరావు ప్రస్తుత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమేష్, పరిపాలనాధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయి రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయల, పెన్షర్స్ సరేండర్ లీవ్ బిల్స్, జీపిఎఫ్, మెడికల్ బిల్స్ గత రెండు సంవత్సరాలుగా చెల్లించకపోవడం విచారకరమని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ చర్యలను తిట్టిపోసి ప్రభుత్వంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం నేడు గత ప్రభుత్వం కన్నా అధ్వానంగా వ్యవహరిస్తుందన్నారు. రిటైర్డ్ అయ్యాక వచ్చే డబ్బుతో పిల్లల పెళ్లి చేయాలని, ఇల్లు కట్టుకోవాలని, బ్యాంక్ లోన్స్ చెల్లించాలని చేసుకున్న ప్లాన్స్ అన్నీ కూడా ఫెయిల్ అయ్యి పెన్షనర్స్ పరువుపోతుందనీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని డిఎలు ఇచ్చినప్పటికిని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డీఏలు పెండింగ్‌లో పెట్టడం చాలా అన్యాయమన్నారు. కనీసం ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పెన్షనర్స్‌కు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

'పెన్షనర్ల సంఘం అభివృద్ధికి కృషి చేయాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పెన్షనర్లతో సాహిత్యం పెంచుకొని సంఘం అభివృద్ధికి నాయకులు కృషి చేయాలని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పెన్షన భవన్లో జరిగిన సామూహిక పుట్టినరోజు వేడుకలు మరియు పెన్షనర్ల డే సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం సంఘం నాయకులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. త్వరలో రాష్ట్రంలో పెన్షన్ తీసుకుంటున్న పెన్షనర్ల అందరికీప్రభుత్వం హెల్త్ కార్డులను జారీ చేయనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెన్షనర్లు చురుకుగా ఉన్నప్పుడే నాయకులు కూడా చురుకుగా ఉండి వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమం గరిడేపల్లి మఠంపల్లి నేరేడుచర్ల పాలకీడు మండలాల అధ్యక్షులు శ్రీనివాసరావు, పూర్ణచందర్ రెడ్డి, ఎండి మోహినిద్దీన్, దేవన్న, అంకతే అప్పయ్య, ఎంఎస్ఎన్ రాజు, కెవిఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా తిరుపతమ్మ

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వేపూరు తిరుపమ్మ సుధీర్‌ను నియామకం చేసినట్లు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతమ్మ సుదీర్ ఎన్నిక పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు బంధువులు అభినందనలు తెలిపారు.



చీడ పీడలపై విద్యార్థినులకు అవగాహన

నవతెలంగాణ-మోతె

చీడపీడలపై విద్యార్థినులకు స్థానిక రైతువేదికలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గ్రామీణ కృషి అనుబంధ కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమీ సికింద్రాబాద్‌కి చెందిన వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయం విధానాలు స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామాన్ని సందర్శించి విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కెవిఎస్ గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ నరేష్ తెలిపారు. వ్యవసాయ పనుల గురించి విద్యార్థులు గ్రామస్తులతో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ అవగాహనా కార్యక్రమంలో విద్యార్థులు ఆశ్రిత, వినీత, ప్రియాంక, శ్రీనిధి, ఏవో అరుణ రైతుల పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎన్‌యంకె ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపి, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ముందు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చట్టాన్ని అడ్డుపెట్టుకొని దొడ్డిదారిలో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఎన్‌యంకె ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చారన్నారు. ఈ అనుమతులు అడ్డుపెట్టుకొని ఇప్పటికే 70 శాతం పని పూర్తి చేశారన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి పనిచేస్తుంటే రెండు సంవత్సరాల తర్వాత అక్కడ ఉన్న భూమి, నీరు, వాయు కాలుష్యమై సుమారు 20వేల మంది ప్రజలు చర్మ, శ్వాసకోశ, లంగ్స్, మెదడు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో పాటు గర్భిణీ స్త్రీల గర్భస్రావం లాంటి అనేక ప్రాణాపాయ వ్యాధులకు బలవుతారు అన్నారు. ఈ విషయమై గత నెల 29న కలెక్టర్‌కి తెలియజేసి, ఈనెల 12న ఫ్యాక్టరీ ముందు దాని రద్దుకై అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేశాము అనారు. కానీ ఈరోజు వరకు ఎలాంటి స్పందన లేదు అందుకే వీలైనంత త్వరలో కలెక్టర్ గారు స్పందించి దానిపైన ఎంక్వయిరీ కమిటీ వేసి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆపి అనుమతులు రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు కోటయ్య, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, శెట్టిగూడెం గ్రామ సర్పంచ్, పానుగంటి మల్లారెడ్డి, కూడలి గ్రామ సర్పంచ్ నరసింహారావు, మాజీ సర్పంచ్ సంగెం లింగయ్య, రైతులు కాకి పాపిరెడ్డి,రాచకొండ పరమేష్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పేర్ల నాగయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పార్టీ జిల్లా నాయకులు వాస పల్లయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాతా,టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్, పిడమర్తి లింగయ్య, చిత్తలూరి లింగయ్య,మాస్ లైన్ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం, మోహన్, మరియమ్మ, లక్ష్మి, శ్యామల, పావని, సత్తెమ్మ మాలంబి,శేషగిరి, రమేష్ పాల్గొన్నారు.

తగ్గిన చిరు ధాన్యాల పంటల సాగు

- వరి సేద్యం పట్ల రైతుల ఆశక్తి

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఏటా చిరు ధాన్యాల పంటల సాగు గణనీయంగా తగ్గిపోతోంది. రైతాంగం అయిన కాడికి తమ భూముల్లో వరి పంటలు పండించేందుకే మొగ్గుచూపుతున్నారు. గతంలో యాసంగి సీజన్‌లో వేరుశనగ, మినుములు, అలిచెంద, పెసర పంటల సాగుకు ప్రాధాన్యతను ఇచ్చేవారు. నవంబరు నెలలో ముమ్మరంగా వేరుశనగసాగు కనిపించేది. డిసెంబర్ నెలలో మినము అలి చెంద పంటల సాగుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వుంటాయి. వానా కాలంలో వర్షాధార పంటగా వేరుశనగ, కంది, పెసర, పంటలను రైతులు సాగు చేసేవారు. అయితే పరిస్థితులు రాను రాను దారుణంగా మారిపోయాయి. సాంప్రదాయ పంటల సాగుకు బదులు రైతులు వాణిజ్య పంటల సాగుపై ఆశక్తి చూపుతున్నారు. దీంతో చిరు ధాన్యాల పంటల సాగు విస్తీర్ణం బాగా తగ్గిపోతోంది. గ్రామాల్లో రైతులు పాతకాలం పంటల సాగుకు స్వస్తి పలుకుతున్నారు. అత్యధికంగా వరి పంటల సాగుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మండలంలో 11రెవిన్యూ గ్రామాలు వున్నాయి. మునగాల. గణపవరం. కొక్కిరేణి రెవెన్యూ గ్రామాలు ఎత్తి పోతల పథకాల కింద వరి పంటలనే సాగు చేస్తున్నారు. బరాఖగూడెం రెవెన్యూ పరధిలో కూడా కొంత భాగం సాగర్ ఆయకట్టు కింద మరి కొంత ఆర్ 9లిప్టు కింద వరి పంటలనే



రైతులు సాగు చేస్తున్నారు. ఎప్పుడైనా యాసంగిలో సాగర్ నీరు విడుదల లేకుంటే ఆరుతడి పంటగా రైతులు మినప. అలిచెంద పంటలను సాగుచేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు మచ్చుకైనా కనిపించటం లేదు. ఈ ప్రాంతంలో అత్యధికంగా రైతాంగం తమ భూముల్లో బోరు బావులు తవ్వుకున్నా రు. నీటి వనరులు కల్పించుకుని యాసంగిలో కూడా వరినే సేద్యం చేస్తున్నారు. ఆకుపాముల రెవెన్యూలో కొంత భాగం లిప్టు ద్వారా వరి సాగు అవుతుండగా.. మరి కొంత భూముల్లో పత్తి, మిర్చి, పండ్ల తోటలను సాగు చేశారు. ఇంకా నాన్ ఆయ కట్టు రెవిన్యూ గ్రామాల్లో కూడా వేరుశనగ, కంది, పెసర పంటల సాగును బాగా తగ్గించారు. నేలమర్రి, తాడువాయి, ఎస్ఎంపేట, మాధవరం, రేపాల, కలకోవ రెవిన్యూ గ్రామాల్లో అత్యధికంగా వరి, పత్తి పంటలే సాగౌతున్నాయి. ఈ గ్రామాల్లో మంచి సారవంతమైన భూములు వున్నాయి. ఇక్కడి రైతులు వర్షాధార పంటగా దశాబ్దాల క్రితం వరకు వేరుశనగ, కంది, పెసర పంటలను విస్తారంగా సాగుచేసేవారు. ప్రస్తుతం ఆ పంటల సాగు కంటికి కనిపించని పరిస్థితి నెలకొంది. పత్తి, వరి పంటల సాగు లాభసాటిగా వుండటంతో రైతాంగం మొత్తంగా వాణిజ్య పంటల వైపే దృష్టి సారిస్తున్నారు. తమ భూములలో వరి పంటలు సాగు చేసుకునేందుకు అనేక మంది రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసుకున్నారు. ఇంకా ఇటీవలి కాలంలో శ్రీరాం సాగర్ నీరు కూడా అందుబాటులోకి రావటంతో వరి విస్తీర్ణం సాగు వేల ఎకరాలకు పెరిగింది. మండలంలో ఈ ఏడాది వానాకాలంలో కంది పంట కేవలం 220 ఎకరాల్లోనే సాగైనట్లు సమాచారం. పెసర 282 ఎకరాల్లో, నూనె గింజలు వేరుశనగ 236 ఎకరాల్లో రైతులు నామ మాత్రంగానే సాగు చేశారు. ఈ వానాకాలం వర్షాలు మెండుగా కుర వడంతో మండలంలో వరి సేద్యం 21,118 వరకు పెరిగింది. పత్తి పంటలు 6906 ఎకరాల్లో సాగుచేశారు. గత కొంత కాలంగా చిరు ధాన్యాలు .నూనె గింజల సాగు పడి పోవటం ఆందోళన కలిగిస్తుంది. చిరు ధాన్యాల పంటల సాగును ప్రొత్సహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించన ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారి శ్యామసుందర్ ఆకస్మిక తనిఖీ చేశారు.దీనిలో భాగంగా అక్కడ స్థానిక వైద్య అధికారి భరత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్యాంపును పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ అమలు తీరును పరిశీలించారు. వంట సామగ్రిని చింత పండు, బియ్యం వివిధ ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్,వైస్ ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వినయ్‌భానురెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-బొమ్మలరామారం



అరుణాచల్‌ప్రదేశ్‌లోని దిరాంగ్ జిల్లాలో ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్‌భానురెడ్డి మృతి చెందిన విషయం విధితమే.కాగా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి ఆర్థికసాయం అందకపోవడంతో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను హాజీపూర్ మాజీ సర్పంచ్ తిరుమలకవితవెంకటేశ్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థికసాయం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పలనర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవెన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4,సంక్షేమ శాఖ 3,జిల్లా పంచాయితీ శాఖ 3, హౌసింగ్ 2, ల్యాండ్ సర్వే 2,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ,పోలీస్,విద్య శాఖకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను వార్డు సమావేశాల ద్వారానే ఎంపిక చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను వార్డు సమావేశాల ద్వారానే ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ కోరారు.సోమవారం పట్టణంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సమావేశం సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో మొదటి విడతలో 1000 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ కమిటీల ద్వారా కాకుండా వార్డుసభల ద్వారా ప్రజల సమక్షంలో అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా అరకొర ఇండ్లు కేటాయించకుండా నియోజకవర్గకేంద్రం స్థాయికి తగ్గట్టుగా ఆలేరు పట్టణంలో మొదటివిడతలో 1000 ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే చేపట్టగా దాదాపు ప్రతి వార్డుకు 200కు పైగా దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్, ముప్పిడి యాదగిరి, బోనగిరి గణేష్, కాసుల నరేష్, చిన్న రాజేష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ నాకు ఉన్న అనుబంధం,ఆ అవకాశం జీవితంలో ఎవరికి రాదేమో

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



కీర్తిశేషులు మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలో పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించే అవకాశం మాకు దొరకడం జీవితంలో అదృష్టంగా భావిస్తున్నానని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం శాసనసభలో సంతాప తీర్మానాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మన్మోహన్‌సింగ్ మన మధ్య లేకపోయినా చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు.ఐదేండ్ల పాటు తెలంగాణ కోసం మా గొంతు వినిపిస్తుంటే ఏ రోజు కూడా అడ్డు చెప్పలేదన్నారు.ప్రధానిగా అపాయింట్మెంట్ ఎప్పుడు అడిగినా ఇచ్చేవారన్నారు.మా సమస్యను ఎంత సమయం కేటాయించి చెప్పిన సావధానంగా వినేవారన్నారు.మూడు లక్షల మంది ప్రజలతో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌గా 2014లో భువనగిరి బహిరంగసభలో ఆయన పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నారన్నారు. ఐదేండ్లు తెలంగాణ రాష్ట్రం కోసం నా సహచర ఎంపీలందరం ఎన్ని గొడవలు చేసినా కూడా మౌనంగా వినేవారని తెలిపారు.తెలంగాణ ప్రజలు మన్మోహన్‌సింగ్ సేవలను మరిచిపోరన్నారు.తెలంగాణకు చిరస్మరణీ తయునిగా నిలిచిపోతారన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన భువనగిరి మండల,పట్టణ ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు గురుస్వామి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను పల్లె మహేష్ గురుస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ గురుస్వామి మాట్లా డుతూ మహా శాస్త్ర సేవ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప సేవ సమాజానికి శబరిమలలోని చెంగనూరులో అయ్యప్పభక్తులకు జరిగే నిత్యాన్న దానానికి తన వంతు కృషి చేస్తున్న రావులనాగరాజు గురుస్వామి చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రావుల మహిపాల్, ఎడ్ల సుధీర్‌రెడ్డి,జిన్న ప్రవీణ్,దొంకేన ఉమేష్ మెడబోయినరాజు,సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



వలిగొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పాఠశాలలో విద్యార్థులకు భరోసా బాధ్యత వహించాల్సిన ప్రిన్సిపాల్ దాడులకు పాల్పడడం సరైన చర్య కాదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లవుడియా రాజులు అన్నారు. సోమ వారం ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావుకు ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో చదువుతున్న 20 మంది విద్యార్థినులపై బాధ్యత భరోసా కల్పించాల్సిన ప్రిన్సిపాల్ విద్యార్థినులపై దాడికి పాల్పడడం సరైనది కాదన్నారు ఈ దాడిలో ఇద్దరు విద్యార్థినిలకు చెయ్యి ప్యాచర్ అయితే కనీసం తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్‌ను విచారిస్తే బాధ్యతరహితంగా తమకు సంబంధం లేదు.. మీ పిల్లలు ఎక్కడ పడ్డారో నని అనడం సరికాదన్నారు. ఈ ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా జిల్లా విద్యా అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ఈర్ల రాహుల్ కొలనుకొండ సతీష్ భవాని శంకర్ లు పాల్గొన్నారు.



సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు బయల్దేరిన నాయకులు

నవతెలంగాణ-మోటకొండూరు

పోరాటాల గడ్డ ఉద్యమాలకిల్ల నల్గొండలో సోమవారం జరిగే సీపీఐ బహిరంగ సభ శతాబ్ది ఉత్సవాలకు మండలకేంద్రం నుండి ఆ పార్టీ నాయకులు బయల్దేరారు బయల్దేరిన వారిలో ఆ పార్టీ సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పసుల నరసింహ, మంచాల రాధమ్మ, పల్లె వెంకన్న, బొడిగె సుదర్శన్, ఏనుగు వెంకట్‌రెడ్డి, శనిగరం భాగ్యమ్మ పైళ్ల రాంరెడ్డి, మెట్టు యాదయ్య, బొలగానిఅశోక్, పిట్టల కర్నాకర్, మంచాలపద్మ, కర్రె సిద్ధులు, రాజయ్య, ఎండిఈసూధి, మంచాలమాధవి, గుర్రాల శ్రీవాణి,సువర్ణ ఉన్నారు.

ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవేపై ..

అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి

- ప్రభుత్వం స్పందించకపోతే వేలాదిమందితో హైవేను దిగ్బంధిస్తాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ దగ్గర హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి దాటి 40 గ్రామాల ప్రజలు పోయి రావడానికి తక్షణం అండర్‌పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో వేలాది మందితో హైవేను దిగ్బంధనం (సడక్ బంద్) చేస్తామని హెచ్చరించారు. సోమవారం సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ, పెంచికలపహాడ్, రామకృష్ణాపురం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ ఐటీఐ ముందు నిరసన దీక్షలు చేపట్టారు.దీక్షలను నర్సింహ ప్రారంభించి మాట్లాడారు.రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు తమ ప్రయాణాన్ని రాకపోకలను భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు కొనసాగించడానికి అడ్డంగా ఉన్న జాతీయ రహదారిని దాటుతుంటే యాక్సిడెంట్స్ జరిగి తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పట్టణం జిల్లాకేంద్రంగా మారిన తర్వాత ప్రజల అవసరాలు పెరిగి రాకపోకలు పెరిగాయని తెలిపారు. అనేక మంది రైతులు తాము పండించిన కూరగాయలను, పాల వ్యాపారులు నిరంతరం భువనగిరి పట్టణానికి తీసుకొచ్చే సందర్భంలో విద్యార్థులు చదువు కోసం, కార్మికులు, వృత్తిదారులు పనుల కోసం రాకపోకలు ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంలో అండర్ పాస్ లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే 25 మందిపైగా యాక్సిడెంట్స్ ప్రాణాలు పోగొట్టుకున్నారని, 80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి క్షతగాత్రులుగా మారారని, లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేసుకుని పనిచేయని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని దీనికోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమంలో ప్రజలు కలిసి రావాలని నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ పాలకులు ఎన్నికలప్పుడు ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవడం గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రోడ్డు వేసినాడే నేషనల్ హైవే దాటడానికి తమ గ్రామాలకు పోయి రావడానికి ఇక్కడ అండర్‌పాస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం, ఏర్పాటు చేయించే బాధ్యత ఆనాడు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు బాధ్యత తీసుకొని అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు . దీక్షలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ సర్పంచ్ మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య, ప్రమాదంలో గాయపడిన బోనగిరి సోమయ్య, బోనగిరి చంద్రమౌళి, పిట్టల కృష్ణయ్య, సుబ్బురు చిన్న బీరు మల్లయ్య, జిట్టి వెంకటరెడ్డి కూర్చున్నారు.కార్యక్రమానికి మద్దతుగా మాజీ జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య, సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల, పట్టణ నాయకులు ఎదునూరి మల్లేశం, కొండా అశోక్, బందెల ఎల్లయ్య, వనంరాజు, అబ్దుల్లాపురం వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, ఎండి. సలీం, దయ్యాల మల్లేశం, శాఖ కార్యదర్శులు మచ్చ భాస్కర్, కూకుట్ల కృష్ణ, జిట్టఅంజిరెడ్డి, మాటూరి కవిత, ఆయా గ్రామాలకు సంబంధించిన చింతల బాలకృష్ణ,జిట్టా బలవంతరెడ్డి, భువనగిరి బాలరాజు, మాటూరి ఎల్లయ్య, చింతల జమ్మయ్య దంతూరి సత్తయ్య, సిరికొండ వెంకటేష్, ఆకుల ప్రభులింగం, మంగా పర్వతాలు, చిన్నంవెంకటేశం, సిలువేరు అశోక్, సుబ్బురు పెద్ద కృష్ణయ్య, సిలువేరు భిక్షపతి, బొల్ల రాములు, దూడల బాలయ్య పాల్గొన్నారు.



అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేసేంతవరకు నిరంతర ఉద్యమాలు

- రద్దు ప్రకటన వచ్చేంతవరకు ఒక్క ఇటుకను కూడా పేర్చనీయం
- పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్, కో కన్వీనర్ జెల్లెల పెంటయ్య, రేహాన్

నవతెలంగాణ-రామన్నపేట



అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు ప్రకటన వచ్చేంత వరకు ప్రతిపాదిత ప్రాంతంలో ఒక్క ఇటుకను కూడా పేర్చనియ్యబోమని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్, కో కన్వీనర్ జెల్లెల పెంటయ్య, రేహాన్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో పర్యావరణ పరిరక్షణ వేదిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధాని గ్రూప్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పబోమని ప్రకటించేంత వరకు ఫ్యాక్టరీ రద్దు కోరుతూ నిరంతరంగా ఉద్యమాలు నిర్వహించేందుకు రూపకల్పన చేశామని తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేయకుండా లాజిస్టిక్ పార్క్, డ్రై పోర్ట్ పేరుతో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టినా అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.

త్వరలోనే నిరంతర ఉద్యమాలకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని తెలిపారు.ఈ ఉద్యమాలకు పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఆర్థిక బలవంతుడైన అధాని మన ప్రాంతంలో అంబుజా సిమెంట్ కంపెనీని నెలకొల్పి ప్రజల ఆరోగ్యాన్ని, మన బతుకులను, మన ఉనికిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాడని ప్రజలందరం ఏకమై ప్రజా బలంతో తిప్పి కొడదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ వేదికనాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎర్ర రమేష్ మీర్జా ఫజల్ బేగ్, ఎండి జమీరొద్దీన్, బావండ్లపల్లి బాలరాజు, బడుగు రఘు, ఎండి నాసర్, కొమ్ము శేఖర్, ఆముద లక్ష్మణ్, చిందం ఉమాకాంతం, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మిషన్ భగీరథ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.శ్రీను అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ధరలు రోజురోజుకు పెరుగు తున్న మిషన్ భగీరథ కార్మికుల జీతాలు మాత్రం రూ.10 వేలకు పైగా పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న కనీసం ప్రమాద బీమా సౌకర్యం లేదని,రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రేగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా జనవరి 06న సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.శ్రీను, కమిటీసభ్యులు సంపత్ కుమార్,ప్రసాద్ సురేష్, మహేష్, వి.జంగయ్య, కుమారస్వామి, యాదగిరి, జంగయ్య పాల్గొన్నారు.



విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-భువనగిరి

దేశంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతున్న, అగ్రగాని విద్యార్థి సంఘం, విద్యార్థుల పోరాటాల వేగుచుక్కగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి జిల్లాకేంద్రంలో రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో, వాస్తల్య కళాశాలలో నిర్వహించారు. స్వాతంత్ర్య ప్రజా స్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ ఆవిష్కరించారు.షాహిద్ భగత్‌సింగ్ నివాళులర్పించి ఈ సందర్భంగా వారు1970 డిసెంబర్ 30వ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందన్నారు.నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్,జిల్లా కమిటీ సభ్యులు భవానిశంకర్, పట్టణ నాయకులు సతీష్, పూజ, మేఘన, శివాని, సంజన, వెన్నెల ,మౌనిక, శిరీష, కావ్య, పవన్, కృష్ణ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ఉరేసుకుని వివాహిత మృతి చెందిన సంఘటన భూదాన్‌పోచంపల్లి మండలపరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరా ప్రకారం.. వరంగల్ జిల్లా వాయిల్లపల్లి జనగాంకు చెందిన నర్ర నాగరాజు బతుకుదెరువు (వడ్డెరపని) నిమిత్తం 13 ఏండ్ల కింద దేశ్‌ముఖి గ్రామానికి వచ్చి జీవనోపాధి కొనసాగిస్తున్నారు. నాగరాజు వికలాంగుడు వీరికి (2) ఏండ్ల కుమారుడు, 10 నెలల కుమార్తె ఉన్నారు. సోమవారం అత్త, భర్త పనికి వెళ్ళిన సమయంలో మాధవి ఆత్మహత్య చేసుకుంది. బాబు ఒక్కడే ఇంటి బయట ఉండ డాన్ని చూసిన ఇరుగు-పొరుగు ఇంట్లోకి చూడగా మాధవి ఉరేసుకొని వేలాడడం కనిపించింది. ఈ విషయాన్ని స్థానికులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి సందర్శించి, మృతదేహాన్ని పంచనామా చేసి, కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రెస్టారెంట్స్, బేకరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

నాణ్యతాప్రమాణాలు పాటించని హోటల్స్, బేకరీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం డిమాండ్ చేశారు.సోమవారం ఆ సంఘం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పలు హోటల్స్, బేకరిలు వాడిన నూనె మరలా వాడడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం, నాసిరకం చికెన్ ఉపయోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించని హోటల్స్, బేకరిల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేశం, కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సాజిద్, సోహేల్, నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామం నుండి రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో సోమవారం భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు జరిగాయి. గ్రామం నుండి కర్రే కరుణాకర్, కర్రే ఉపేందర్, కొడపాక శేఖర్, కొడపాక మహేష్, నారా సాయిరాం, నారాశివ, ఆరే గణేష్, పల్లెపాటి భాను కాంగ్రెస్‌లో చేరారు.వారికి ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



సర్వేనెంబర్ 700లో 105 మంది లబ్దిదారులకు ప్లాట్లు చూపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలో 2005 ఏడాదిలో పట్టాలు ఇచ్చిన 105 మందికి స్థలాలు కేటాయించి ఇండ్లు కట్టించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు కేటాయించాలని డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు గదులు కేటాయించాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాళీ స్థలం ఉంటే ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు కట్టుకొని కోవడానికి రూ.5 లక్షల ఇస్తామని సర్వేలు చేస్తున్నారన్నారు.వార్డుకమిటీలు వేసి ప్రజల మధ్యే లబ్దిదారులను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెలఎల్లయ్య, వనంరాజు, పట్టణ నాయకులు వల్దాస్ అంజయ్య ,చింతల శివ, మాటూరు కవిత. పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం మండలకార్యదర్శి కాసులనరేష్ అన్నారు.సోమవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు పట్టణకేంద్రంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బొనగిరి గణేష్,ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు మాదాని నవీన్ ఎస్ఎఫ్ఐ మండలఉపాధ్యక్షులు కంతివిక్రమ్, కమిటీ సభ్యులురాజ్‌కుమార్,సిద్దార్థ్,కళాశాల విద్యార్థులు ప్రియాంక, సింధు, ప్రవలిక, సంకీర్తన,వెంకటేష్,రవి, భానుప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించే భోజన నిర్వాహకులు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎంపీడీవో రాములునాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం చిన్నంచిత్తరంజన్, ఉధ్యాయులు గడ్డమీది శ్రీను, డి.సంతోష, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డాక్టర్ అరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ చైర్మెన్ అరుట్ల సుశీలదేవి మండల కేంద్రంలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారమ్స్, రన్నింగ్, లాంగ్, జంప్, షాట్‌పుట్, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం వంటి వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఆసక్తి కలిగిన పాఠశాలల బాధ్యులు 9848387964, 9908997102 సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలకు ఆహ్వానం

- మాజీ ఎంపీ బూర, వాసవి గ్రూప్ చైర్మెన్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపాలిటీలోని శ్రీ పాండురంగ స్వామి భజన మండలి 50 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే జనవరి 4,5,6తేదీలలో నిర్వహించనున్న భజన మండలి స్వర్ణోత్సవాలకు మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, హైదరాబాద్ వాసవి గ్రూప్ చైర్మెన్ ఎర్రం విజయ్ కుమార్ ,డైరెక్టర్ ఇబ్రహీంపట్నం చంద్రశేఖర్ లను కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు, ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాండురంగ స్వామి భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్లు,కాంగ్రెస్‌నాయకులు భోగ స్వామి,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పోచంపల్లి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, భజన మండలి సభ్యులు ఎస్స సిద్దేష్ పాల్గొన్నారు.



'పేద ప్రజల శ్రేయస్సు కోరి పని చేసింది టీడీపీ'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజల శ్రేయస్సు కోరి పని చేసింది టీడీపీ మాత్రమేనని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో సోమవారం రైల్వే గేట్ వద్ద టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ స్మరించు కుంటూ సమావేశం నిర్వహించారు. పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో 2024-26 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కో ఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు మర్రెడ్డి సాంబిరెడ్డి తో కలిసి సభ్యత్వ నమోదు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు తో ప్రతి ఒక్కరికి 5లక్షల ఇన్సూరెన్స్, మట్టిఖర్చుల క్రింద తక్షణ సహాయంగా రూ:10వేలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మర్రెడ్డి సాంబిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, టీఎస్ఎస్ఎఫ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భోగ సంతోష్, వడ్డేమాన్ వెంకటేష్, భిక్షపతి, అశోక్,సత్తయ్య పాల్గొన్నారు.



ట్రాన్స్ ఫార్మర్, కంప చెట్లను తొలగించాలి

నవతెలంగాణ-చండూరు



రోడ్డు ప్రమాదాలకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్,కంప చెట్లను తొలగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం నేర్మట గ్రామంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ నెర్మట, ధోని పాముల రోడ్డు వెంటకంప చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ లపార్టీ నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, యాదయ్య, గుయ్యని పండుతదితరులు పాల్గొన్నారు.

రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సంఘ పరిధిలోని గ్రామాల రైతులకు పాడి గేదెల కొరకు ఎనిమిది మందికి రూ.25 లక్షల 25వేల రుణాలు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. వ్యవసాయ రుణాలతో పాటు పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు తమ సంఘం నుండి అతి తక్కువ వడ్డీకే రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు ఎకరాల పొలం ఉన్నరైతులకు నాటు కోళ్ల పెంపకం, గొర్రెలు కొనుగోలు చేసేందుకు 50 శాతం సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తున్నామని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, శెట్టి శ్రీనివాసరావు, వట్టే సీతారామయ్య గోబ్రా, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి అమరవీరుల ఆశయాలతో బలమైన ఉద్యమాలు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



విద్యార్థి అమరవీరుల ఆశయాలతో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ అన్నారు. ఆ సంఘం 55వ అవతరణ దినోత్సవం నల్గొండ పట్టణ కేంద్రంలో ప్రభుత్వం బాలుర కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ఎగరవేశారు.. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారం నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ 55 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థి నాయకుల త్యాగాలతో తెల్లటి గుడ్డపై ఎర్రటి చుక్క ఎస్ఎఫ్ఐ విద్యా రంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సవాళ్లపై పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకంగా భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. స్కాలర్‌షిప్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని విద్యార్థులతో పెట్టుకుంటే గత ప్రభుత్వాలకి గత అయితే పట్టిందో భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నల్లగొండ డివిజన్ ఉపాధ్యక్షుడు నవదీప్, కిరణ్,సాయి విఘ్నేష్,అంజి,శ్రీను మనోజ్ ,వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ నందు ఆసంఘం 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు న్యూమాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, బురాన్, సమీర్, దత్తు, కళ్యాణ్, కావ్య, నాగ, పుష్ప, స్పందన, కవిత తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంగం డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బురాన్, సోహెల్, మండల ఉపాధ్యక్షుడు మాతంగి కార్తీక్, విద్యార్థినీ విద్యార్థులు సోమేష్, మహేష్, రాజు, నవీన్, మణికంఠ, సాయి, చరన్, కావ్య, స్వాతి, యశశ్వినీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. సోమవారం ఆ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణలోని పలు కేంద్రాలలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం , సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జల్లెల ఇద్ది రాములు, మోర రోహన్, కొర్ర దినేష్, రామావత్ శరత్, అపర్ణ, సౌజన్య, నందిని, శ్రావణి లావణ్య, మమత, అంజలి, సంధ్య, పూజ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బూడిగ వెంకటేష్లు అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను విద్యార్థులతో కలిసి కళాశాలలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఇద్ది రాములు, కొర్ర దినేష్, ఆర్. శరత్, రోహిత్, పూజ, మంజుల, నందిని, సరస్వతి, చరణ్, వెంకటేష్, మహేష్, మల్లేష్, రాహుల్, సందీప్, రాజకుమార్, లయ, అనూష, ప్రవళిక, రవళి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని జాయ్ పారామెడికల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆ సంఘం డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు నవీన్, శివకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

- 66 ఫిర్యాదుదారులు స్వీకరణ
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేయనివారు ప్రస్తుతం ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చుని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా వివిధ కారణాల వల్ల కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోలేదని, అలాంటివారు ఇప్పుడు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో లేదా మున్సిపాలిటీకి చెందిన వారైతే మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చుని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన ఈ నెల 31 లోపు సర్వేను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, సర్వే చివరి దశకు చేరుకున్నందున జాగ్రత్తగా, నాణ్యతగా ఉండేలా చూడాల్సిన అవసరం మండల ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. సర్వే నాణ్యత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బాగా చేయటం పట్ల ఆమె మండల ప్రత్యేక అధికారులను, ఎంపీడీవోలను అభినందించారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ముఖ్యంగా పిర్యాదుదారులు మళ్ళీ మళ్ళీ తిరగకుండా ఫిర్యాదు పరిష్కారంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, పరిష్కారం అయ్యేలా ఉంటే తక్షణమే పరిష్కారం చేయాలని, లేనట్లయితే ఎందుకు పరిష్కారం కావడం లేదో ఫిర్యాదు దారుకి తెలియజేయవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. ఇదే పద్ధతిని డివిజన్, మండల స్థాయిలో సైతం ఫిర్యాదుదారులకు తెలియజేసి ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని అన్నారు. కాగా ఈ సోమవారం (66) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, గృహ నిర్మాణ పిడి రాజకుమార్, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

కేజీబీవీ, మోడల్‌స్కూల్ హాస్టళ్ల ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



విద్యాశాఖ సమగ్ర శిక్ష లో ట్రైప్ ఫోర్ కేజీబీవీ మోడల్ స్కూల్ అటాచ్డ్ గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న కేర్ టేకర్, ఏఎన్ఎం, కుక్కింగ్ వర్కర్స్‌కు పే రోల్ ఐడి ఇచ్చి 26 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల జిల్లా జిల్లా స్థాయి సమావేశం రాసాల శ్రీను అధ్యక్షతన ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్ష లో భాగంగా ట్రైప్ ఫోర్ కేజీబీ మోడల్స్ స్కూల్ అటాచ్‌డు గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న కేర్ టేకర్, ఏఎన్ఎం, కుకింగ్ వర్కర్స్ 2015 నుండి 10 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని వీరికి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి కనీసం అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.24 గంటలు డ్యూటీ చేస్తున్నారని ఇది ఆపాలని కోరారు. పే రోల్ లేదనే నెపంతో వీరికి కనీస వేతనాలు ఇవ్వకుండా స్కూల్‌కు వచ్చే బడ్జెట్ తోనే తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 192 గర్ల్స్ హాస్టల్‌లో సుమారు1200 మంది 24 గంటలు పనిచేస్తున్నారని, సెలవులు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. వీరికి పే రోల్ ఐడి ఇచ్చి 26 వేల కనీస వేతనం ఇవ్వాలని, వీరందరినీ విద్యా శాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఆరోగ్య , జీవిత బీమా 10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె జానకమ్మ, శ్వేత, రాణి నాగలక్ష్మి విజయ ప్రమీల నాగమణి సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభకు తరలిన సీపీఐ శ్రేణులు

నవతెలంగాణ-మర్రిగూడ



జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీలో సోమవారం జరిగిన సీపీఐ 100 వసంతాల ఉత్సవాల సభకు మండలంలోని ఆయా గ్రామాల నుండి ఆ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు..ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సురేష్, సీనియర్ నాయకులు ఆకుల రఘుమయ్య, ఆకుల వెంకట్రావ్, బుర్ర శేఖర్, ఎరుకల యాదయ్య, ఎరుకల నిరంజన్, లెంకలపల్లి గ్రామ శాఖ జక్కల అంజయ్య యాదవ్, బోడ అంజయ్య, ఏర్పుల సంజీవ, బోడ అంజయ్య, ఏర్పుల పెద్ద మల్లయ్య, తిప్పర్తి ప్రకాశం, తిప్పర్తి శ్రీరాములు, కర్నాటి శేఖర్, దుర్గయ్య, నకిరేకంటి లింగయ్య, మేతరి లింగయ్య, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యమ కేసులు ఎత్తి వేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఆర్టీసీ పరిరక్షణ కోసం జరిగిన పోరాటంలో అప్పటి ప్రభుత్వం ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆర్టీసీ ఉద్యమ కేసు మోపబడిన ప్రజాసంఘాల నాయకులు కోర్టుకు హాజరయ్యారు ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2019లో ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ పరిరక్షణ కోసం మహోద్యమం రాష్ట్రవ్యాప్తంగా 54 రోజుల నిరవధిక సమ్మె జరిగిందని గుర్తు చేశారు. ఆ సందర్భంలో జరిగిన నిరసన కార్యక్రమాల్లో ప్రజాసంఘాల నాయకులపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు మోపిందని అన్నారు. ఆ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అనిల్ కుమార్, కొండేటి మురళి, నవీన్‌కుమార్, బొంత రమేష్, రామలింగయ్య ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూ రంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకుంటూ పోలీసు వారి సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినదని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని తెలిపారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలని తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామని పేర్కొన్నారు. న్యూ ఇయర్ అఫర్‌ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నదని కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని సూచించారు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.

రాఘవపురంలో మహిళా డిగ్రీ కళాశాలను యథావిధిగా కొనసాగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



విద్యార్థులకు చదువుకు దూరం కాకుండా విద్యార్థినుల జీవితాలతో చెలగాటం ఆడకుండా మహిళా డిగ్రీ కళాశాలను యథావిధిగా కొనసాగించి, గురుకులలకు నూతన భవనం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఈవిషయమై కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ 2016 సంవత్సరంలో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల మంజూరైందన్నారు. బీబీనగర్ మండలకేంద్రంలో ప్రయివేట్ కళాశాల అద్దె భవనంలో ఒక సంవత్సరం పాటు దానిని కొనసాగించారని, 2017లో (ఆర్మీ డిఫెన్స్) మహిళా డిగ్రీ కళాశాల ను మంజూరు చేస్తూ వెలువడిందన్నారు. కొత్త భవనం అందుబాటులో లేకపోవడం వలన బీబీనగర్ మండల పరిధి లోని రాఘవాపురం గ్రామంలో ఉన్న ప్రయివేటు కళాశాల భవనంలో షిఫ్ట్ చేశా రన్నారు. అక్కడ ఆ భవ నంలో ఏడేండ్లుగా కొనసాగించారన్నారు. అనంతరం ఇక్కడి నుండి మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల పరిధిలోని ఔషపూర్ కి తరలించడం జరిగిందని, ఔషపురంలో 3 క్యాంపస్ నడుస్తున్నాయని, విద్యార్థులకు సరైన తరగతుల లేక విద్యార్థులు చాలా ఇబ్బందిగా గురవుతున్నారు విద్యార్థులకు చదువులకు ఆటంకం కలగకుండా విద్యార్థుల జీవితాంతం చెలగాటమాడకుండా యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరు అయిన డిఫెన్సి ఆర్మీ కళాశాలను ఇదే జిల్లాలోని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని, శంకర్, నాయకులు సతీష్ పాల్గొన్నారు.

జనవరిలో తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే జనవరిలో "రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్" అనే నినాదంతో 'తెలంగాణ గోల్డ్ కప్ 2025' క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ కో-ఆర్డినేటర్ కావలి వెంకన్న తెలిపారు. హైదరాబాద్ తో సహా 32 జిల్లాలలో ఈసారి తెలంగాణ గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబరాలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధ తిలో నిర్వహించి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. విజేత జట్టుకు రూ. 50వేల నగదు బహుమతి, ట్రోఫీ, రన్నరప్ జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి, ట్రోఫీలు అందజేయనున్నట్లు వివరిం చారు. టోర్నీ నిర్వహణ కోసం నిర్వాహణ కమిటీ నిబంధనల మేరకు కొంత ఎంట్రీ ఫీజును నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని నల్గొండ జిల్లా క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9573377729, 9989168171,7989338567,9666399982 నంబర్లను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పోతుల నరేందర్, లీపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోచ్ రాజు, గౌరు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ నార్త్ సైడ్ టెండర్ల పై భూ నిర్వాసితుల నిరసన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నార్త్ భాగం టెండర్ల ప్రక్రియ పైన ఇచ్చిన ప్రకటన అశాస్త్రీయమని, 94శాంభూ సేకరణ అయి పోయిందని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చెప్పి టెండర్ ప్రక్రియను కొనసాగించాలని చేస్తున్న ప్రచారము బూటకమని,భువనగిరి జిల్లావ్యాప్తంగా ఒక్క రైతు కూడా అంగీకార పత్రం ఇవ్వకుండానే 94శాతం ఎట్లా అయిపోయిందని భూనిర్వాసితులు వాపోయారు. సోమవారం యాదాద్రిభు వనగిరి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు పోలీసుల అండతో 94శాతంభూ సేకరణ అయిందని చెబుతూనే రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ,త్రీజీ నోటీసులు ఇస్తూ ఇంకా భూ సేకరణ ఎందుకు చేస్తున్నారు? ఇదేమైనా మీరు చెబుతున్న ప్రజా పాలన లేక రాచరిక పాలన? అని నిలదీశారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు రైతుల అంగీకారం లేకుండా అశాస్త్రీయంగా ఇట్లనే ముందుకు తీసుకెళ్తే భూ నిర్వాసితులు తిరగబడతారని, సావడానికి అయిన సిద్ధమేగాని భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఈరోజు 30.12.24 న భూనిర్వాసితులం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఈ టెండర్ ప్రక్రియ అశాస్త్రీయమని, భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతు కూడా సిద్ధంగా లేదని, భూ సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదని కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్రిబుల్‌ఆర్ అలైన్మెంట్‌పై కమిషన్ వేసి నిజనిజాలను తేల్చాలని కోరారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ 31.12.24 రోజున కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ని, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్‌ను కలిసి టెండర్ ప్రక్రియ పైన జరుగుతున్న అశాస్త్రీయతను తెలియజేయడానికి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున భూనిర్వాసితులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దబ్బేటి రాములు గౌడ్, మరుపాక లింగంగౌడ్, సందగల్ల మల్లేష్ గౌడ్,జాల వెంకటేష్‌యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, నర్సిం హాయాదవ్, జంగయ్య యాదవ్, అంజయ్య, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి,పంకర్ల యాదయ్య యాదవ్, వల్లూరి భోగయ్య, గజ్వేల్ భువనగిరి భూని ర్వాసితులు జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జూడో చాంపియన్స్‌లను అభినందించిన భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎల్లారెడ్డిగూడెం శ్రీకృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు కనుకు శ్రీజ ఖమ్మం పార్టీ వర్షశ్రీ నీరజ ,బద్ధం అవిలాష్ గౌడ్ కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన సందర్భంగా వారిని పాఠశాల ప్రాంగణంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామంకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ వడ్డే భూపాల్ రెడ్డి గారు అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు తీసుకొచ్చి పాఠశాలకు మన గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని విద్యార్థులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మట్ట చెన్నయ్యగౌడ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందుపట్లలో ధనుర్మాస పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా ధనుర్మాస పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునుండే ఆలయానికి వచ్చి పుష్పమాల కంకర్యం, విశేష పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు గారు, విజయలక్ష్మి కొప్పు సత్తయ్య మామిళ్ల కృష్ణమూర్తి నాగమణి సంప్రద, అంజమ్మ, కళ్యాణి, ఆలయ పూజార్లు పాల్గొన్నారు.

డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్‌కు భారత విద్యారత్న పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎల్లారెడ్డిగూడెంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్, అంజలి మట్ట ఎల్లయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ డా మట్ట చెన్నయ్యగౌడ్ విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలలో చేస్తున్న కృషికి పుడమి సాహితి వేదిక, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి తెలంగాణ వారు గుర్తించి ఈనెల 29న ఖమ్మంలో నిర్వహించిన ఆరో వార్షికోత్సవంలో డాక్టర్ చెన్నయ్యగౌడ్‌కి భారత విద్యారత్న పురస్కారంను పద్మశ్రీ వనజీవి రామయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో తన బాధ్యతలను మరింత పెంచిందన్నారు. ట్రస్ట్ నుంచి వచ్చే విద్యా సంవత్సరం మరి కొంతమంది తల్లి తండ్రి లేని విద్యార్థులకు మా పాఠశాలలో ఉచిత విద్యను అందజేస్తామన్నారు.



గురుకులాల్లో వైద్య శిబిరం

నవతెలంగాణ-మోటకొండూర్

మండలపరిధిలోని ఎస్సీ బాలుర వసతి గృహం, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల వసతి గృహంలో వైద్య శిబిరాలు నిర్వహించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు.బాలికల గురుకుల వసతిగృహం నందు 32మందికి, బాలుర వసతి గృహనందు నలుగురికి చిరు వ్యాధులైన సర్ది, దగ్గు, అలర్జీ, తలనొప్పి, పిరియడ్స్ వంటి చిన్న వ్యాధులకు చికిత్స చేసి, మందులను అందజేశామని తెలిపారు. వసతిగృహాల పరిసరాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, డాక్టర్ శివాని, ఎంఎల్ హెచ్‌పి పార్వతమ్మ, హెచ్‌ఈఓ నర్సింహ, ప్రిన్సిపాల్ జ్యోతి, వార్డెన్ ఆనంద్,ఆరోగ్య కార్యకర్తలు ధనమ్మ, యాకయ్య, ఆశా కార్యకర్తలు మహాలక్ష్మి, ఐలమ్మ, వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పనులను విశ్వబ్రాహ్మణులకు అప్పగించాలి

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరాచారి

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఇనుప (వెల్డింగ్), తలుపులు, దర్వాజలు, కిటికీలు తయారీ పనులు విశ్వ బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరాచారి, మండల అధ్యక్షులు మారోజు అనంతాచారి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో ఆ సంఘం మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా చేతివృత్తులైన కమ్మర, వడ్రంగి, తయారీదారులకు కాకుండా కార్పొరేట్ సంస్థలకు ఈ తయారీని అప్పగించడం వల్ల స్థానికంగా చేతివృత్తుల పైన జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నదన్నారు. ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాంజోజు శ్రీనివాసాచారి, గంధమల్ల దశరథచారి, ఆకవరం శ్రీనివాసచారి, మారోజు రాఘ వాచారి,శానగొండ శ్రవణ్ చారి, కన్నెకంటి ప్రభాకరాచారి, మారోజు వెంకన్న, ఆకవరపు ఉదయ్ కుమార్, చారి, చోల్లేటి నరేష్‌చారి, గిన్నెల సాయికుమార్ చారి, పడకంటి నర్సింహాచారి, దేవరకొండ లక్ష్మీపతి, శానగొండ నాగరాజు, కూరెళ్ళ రామకృష్ణ, అక్కినపల్లి ఉపేంద్రాచారి, కాంకోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన ఏపీజీబీ బ్యాంకు సేవలు

- 2025 జనవరి నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఖాతాదారుల సేవలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఏపీజీవీబీ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మార్పు చెందే క్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ సేవలు నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ 2025 జనవరి 1 తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారి ఆలేరు మండల, పట్టణ ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలందించనుంది. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఉండే విధంగా చర్యలు తీసుకోవడంతో తగు మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలు కలిపి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మార్పు చేసే సమయంలో మన బ్యాంకు సేవలు ఈనెల తేదీ 28 నుండి ,29 ,30 ,31వ తేది వరకు పూర్తి సేవలు నిలిచిపోనున్నాయి.నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఫోన్‌పే, గూగుల్‌పే ఇంకా కొన్ని సేవలు అందుబాటులో ఉండవని బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ తెలియజేశారు. బ్యాంకు ఖాతా దారులకు అత్యవసరమైన బ్యాంకు కార్యకలాపాలు నూతన సంవత్సరం ప్రారంభం కానున్నాయి.

ఏపీజీవీబీ బ్యాంక్ ఖాతాదారులు సహకరించాలి

మేనేజర్ బి. రామకృష్ణ

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు, తెలంగాణ గ్రామీణబ్యాంకుగా మారుతుండడంతో బ్యాంకు సేవలు 1వ తేదీ జనవరి 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అన్ని రకాల సేవలను యథావిధిగా ఖాతాదారులకు అలందిస్తాం.ఈ మార్పు సమయంలో కలిగే ఆ సౌకర్యాన్ని చింతిస్తున్నాం. మార్పునకు ఖాతాదారులు సహకరించాలి.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి



ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండ లంలోని శెట్టిపాలెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేటి వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. రైతులకు రెండు పంటలు పూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ రైతు భరోసాన్ని ఇవ్వలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతులు ఎకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమ చేయలే దన్నారు. వృద్ధులకు, వితం తువులకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అమలు చేయలేదన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12000 అందిస్తామని మాట తప్పిందన్నారు. రైతులందరికీ భూ పరిమితి లేకుండా రైతు భరోసా తక్షణమే అందివాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ కాట్రాగడ్డ గోపాలరావు, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మెన్ పెద్దపుంగ సైదులు, మాజీ డైరెక్టర్ కట్ట వెంకటయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

- కాంగ్రెస్ యువజన నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి



నవతెలంగాణ-మర్రిగూడ

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి అన్నారు.సోమవారం గ్రామంలోని ప్రధాన కూడలిలో 60 సిమెంటు బెంచీలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.తమ గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని గ్రామ అభివృద్ధిలో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడెం వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రామ్,ఏడుదొడ్ల కృష్ణారెడ్డి,మామిడి అంజయ్య,పాలాగోని అబ్బయ్య, మాడెం జంగయ్య,నిమ్మరసు రమేష్,చిలువేరు యాదయ్య,మామిడి వెంకటయ్య,నకరగోని కొండల్, గ్యార వెంకటేష్,బచ్చనగోని లింగం,వల్లంల శ్రీశైలం జరిగింది పాల్గొన్నారు..

వాహనాలు, తోపుడు బండ్లు పార్కింగ్ రోడ్డుపై నిలపొద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రోడ్లపైకి తోపుడు బండ్లు, వాహనాలు నిలపకూడదని, ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్డు కిరువైపులా రోడ్డు బయటి వరకు ఉన్న బండ్లను, షాప్‌లను రోడ్డు లోపలికి పెట్టించారు. ఈ సందర్భంగా వాహనాదారులకు, రాకుండా ఉండడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ. 12 వేలు ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్న చెప్పి సంవత్సరం పూర్తయిన నేటికీ డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య విమర్శించారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబు కార్డు ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి 12 వేల రూపాయల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు. లబ్దిదారులను గ్రామసభల ద్వారా అర్హత ఉన్న జాబు కార్డు దారులతోపాటు వలస కార్మికులకు, పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలన్నారు. .ఉపాధి హామీలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, గిరిజన, మహిళ, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివర్ల మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్, సిఐటి యు జిల్లా నాయకులు వరికుప్పల ముత్యాలు చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వ్యాసరాని శ్రీను రైతు సంఘం నాయకులు వేముల లింగస్వామి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్టాలింగస్వామి .కెవిపిఎస్ జిల్లా నాయకులు గోల్కొండ రాములు.వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పగిళ్ల మధు. డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు వంటపాక రమేష్.ఎర్ర మహేందర్ పాల్గొన్నారు.

2025 లో కేటీఆర్ అరెస్టు ఖాయం

- కొత్త సంవత్సరంలో కేటీఆర్, హరీశ్‌లకు సినిమా చూపిస్తాం
- కవితకి బీసీల గురించి మాట్లాడే హక్కు లేదు
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

నూతనంగా రానున్న 2025లో కేటీఆర్ అరెస్టు కావడం ఖాయమని, కొత్త సంవత్సరంలో కేటీఆర్, హరీష్‌లకు సినిమా చూపిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు వచ్చిందన్నారు. కవితకి బీసీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కొత్త ఏడాదిలో హరీష్‌రావు కొత్త దారి చూసుకోవడం ఖాయం జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు పదేండ్లు తెలంగాణను లూటీ చేశరని విమర్శించారు తెలంగాణను ఏటీఏం లాగా వాడుకున్నారన్నారు. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని 2025లో కేటీఆర్‌కి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుడ్ని కోరుకుంటున్నామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మన్మోహన్ గురించి నాలుగు మంచి మాటలు మాట్లాడుతాడన్నారు. తెలంగాణ రావడంలో మన్మోహన్‌సింగ్ పాత్ర మరవలేనిదన్నారు. సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వ బోతున్నామని తెలిపారు. కేటీఆర్, హరీష్ ప్రతిపక్ష నేత హోదా కోసం పోటీ పడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలు ఉన్నాయన్నారు. బీసీలకి అన్యాయం చేశారనే బీఆర్ఎస్‌ను బొంద పెట్టారన్నారు.బీఆర్ఎస్ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నిరుపేదలకే మొదటి ప్రాధాన్యం, పుకార్లను నమ్మొద్దు

- ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం
- కాంగ్రెస్ ఓబీసీ మండలచైర్మన్ శిఖ అరవింద్‌గౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇల్లు పథకం నిరుపేదలకు మొదటి ప్రాధాన్యమిచ్చి, విడతలవారీగా ప్రతి పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, పుకార్లను నమ్మవద్దని కాంగ్రెస్ మండల ఓబీసీ చైర్మన్ శిఖ అరవింద్‌గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో ఆయన సోమవారం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో అర్హులైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ఉంటుందన్నారు.పదేండ్లకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇండ్ల పేరుతో కాలయాపన చేసిందని ఆరోపించారు.కావాలనే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు.ఆ పార్టీ నాయకులు చేసే విష్రప్రచారాన్ని నమ్మొద్దన్నారు.అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్నారని, అర్హులైన వారిని ప్రభుత్వమే గుర్తిస్తుందని తెలిపారు. అర్హులైన వారిని గుర్తించడానికి అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని అన్నారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో ఆ పార్టీ నల్గొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. కనీసం రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని, అన్నారెడ్డి గూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. చందనపల్లి గ్రామానికి దగ్గరలా ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డు వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తొలగిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. దీనివలన రామారం చందనపల్లి పానగల్లు సూరారం రామారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ , మండల కార్యదర్శి నలుపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, నాలుపరాజు సైదులు,,బొల్లు రవీందరు,ఉప్పుల గొపాలు, గోలి నర్సింహా, మానుపాటి ఎల్లయ్య, ఏపూరి జానయ్య ,కొత్త అంజయ్య, కండే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యా అభివృద్ధి కోసం తీర్మానాలు ఆమోదం

- టీఎస్ యూటీఎఫ్ 2025 క్యాలెండర్ ,డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



టీఎస్‌యూటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభలు మూడవ రోజున లక్ష్మీ గార్డెన్‌లో ముగిసాయి. ఈ మహాసభలలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా టీఎస్‌యూటీఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. మూడవరోజు మహాసభలలో తెలంగాణ రాష్ట్ర విద్యా పరిరక్షణకు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానాలు

జాతీయ విద్యా విధానం ఎన్ఈపీ-2020 ని రద్దు చేయాలి.

నో డి టెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. విద్యలో మతతత్వ విధానాలను విడనాడాలి. శాస్త్రీయ బోధన విధానానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. విదేశీ యూనివర్సిటీలను దేశంలో నియంత్రించాలి. సిలబస్ మార్పు పేరుతో శాస్త్రీయ అంశాలను, లౌకిక, సామ్యవాద భావాలకు అనుగుణమైన పాఠ్యాంశాలను తొలగింపు నిలిపివేయాలి. దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా (కార్పోరేట్ సభ్యులకు వరంగా) మారిన సిపిఎస్ , యుపిఎస్ విధానాలను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్దరించాలి. మధ్యతరగతి ఉద్యోగులపై పెనుభారం గా ఉన్న ఆదాయపన్ను స్లాబులను సవరించాలి. స్టాండర్డ్ డిడక్షన్ ఎనిమిది లక్షలకు సేవింగ్స్ ఐదు లక్షలకు పెంచాలి. కొత్త పన్ను విధానంలో కూడా మినహాయింపులను తగ్గించి పన్ను చెల్లించేలా సవరణలు చేయాలి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఎస్, యుపిఎస్ ఉపాధ్యాయులకు ఓటుహక్కు కల్పించాలి. ఈ మేరకు ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950ని సవరించాలి. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. పాఠశాలలో వసతుల కల్పన కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టి మధ్యలో నిలిచిన లి"మన ఊరు మనబడి"లి పనులను పూర్తి చేయాలి. మిగిలిన పాఠశాలలో లి"అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ"లి ద్వారా వసతులు కల్పించాలి. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పెంచుటకై మెనూ ను సవరించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు యూనిఫామ్ తో పాటు టై, బెల్ట్ రెండు జతల షుఉస్ అందించాలి. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలలను అవసరమైన చోట మోడల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలి.

ఉపాధ్యాయ సమస్యలపై

తక్షణమే పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని 01.07.2023 నుంచి అమలు చేయాలి.పెండింగ్ లో ఉన్న 4 డిఏలను విడుదల చేయాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులతో సహా 2004 సెప్టెంబర్ 1కి పూర్వమే నోటిఫికేషన్ ఇచ్చి తర్వాత ఉద్యోగ నియామకం జరిగిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం మేమో 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలి. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి. ఖాళీగా ఉన్న జిహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలి. ఉపాధ్యాయులకు జేఎల్ ప్రమోషన్స్ కై 40శాతం కోటాను పునరుద్ధరించి ప్రమోషన్స్ కల్పించాలి. జీవో 223 ని రద్దు చేయాలి. అన్ని అప్ గ్రేడ్ పాఠశాలలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి బై ఫర్కేట్ చేయాలి. పండిట్, పిఈటి అప్గ్రేడ్ పోస్టుల్లో మిగిలిపోయిన పండిట్, పిఈటీలకు ప్రమోషన్లు ఇవ్వాలి. గత ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలి. డిఎడ్ అర్హతతో పాటు బిఎడ్ అర్హత కలిగిన ఎస్జీటీలకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అర్హత కల్పించాలి. సర్వీస్ నిబంధన సవరణకు పూర్వం ఏర్పడిన ఎస్ఏ భాషలు, పీడీ ఖాళీ పోస్టులలో జీవో 11, 12ల ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి. 398 రూపాయల వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, అందరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించాలి. వారందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. కేజీబీవీ, యుఆర్ఎస్, గిరిజన, ఆశ్రమ పాఠశాలలో, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్ లందరికీ ఆయా పోస్టుల మినిమం బేసిక్ పేను అమలు చేయాలి. గురుకుల ఉపాధ్యాయులకు పని భారాన్ని బట్టి అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి లేదా పని భారాన్ని తగ్గించాలి. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీల్లో ప్రత్యేక వార్డెన్లు, కేర్ టేకర్లను నియమించాలి. ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మెడికల్ రీయంబర్స్మెంట్ పరిమితిని 2 లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయలకు పెంచాలి. రీయంబర్స్మెంట్ బిల్లులు మంజూరులో అసాధారణ జాప్యాన్ని నివారించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సంస్కరించాలి. ఉద్యోగులందరికీ నగరు నగదు రహిత వైద్యం అందించాలి. ఉపాధ్యాయులు, ఉద్యోగులందరికీ మెరుగైన వైద్య సౌకర్యం కల్పించుటకై జిల్లా మెడికల్ కాలేజీ లన్నింటినీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్గ్రేట్ చేయాలి. వెల్నెస్ సెంటర్లను బలోపేతం చేయాలి. గురుకుల, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్, కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగులకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయాలి. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పండిట్, పీఈటీ పోస్టులను అప్డేట్ చేయాలి. అప్‌గ్రేడ్ ఆశ్రమ పాఠశాలలన్నిటికీ పాటర్న్ ప్రకారం అవసరమైన పోస్టులు మంజూరి చేయాలి. ఆశ్రమ పాఠశాలలు మరియు ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో అకాడమిక్ పర్యవేక్షణకు విద్యా సంబంధిత అధికారులను నియమించాలి. గురుకుల పాఠశాలలో మెనూ, అకాడమిక్, పరిపాలన విషయాల్లో ఏకీకృత విధానం కోసం కామన్ డైరెక్టేట్ ను ఏర్పాటు చేయాలి. మధ్యాహ్న భోజన పథకానికి ప్రతినెల సకాలంలో బిల్లులు చెల్లించుటకు అవసరమైన గ్రీన్ ఛానల్ పేమెంట్ సిస్టంను పాటించాలి.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, వివో టి పత్రిక సంపాదకులు పి మాణిక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖర్ రెడ్డి, కే సోమశేఖర్, ఏ వెంకట్, టి సత్యానంద్, జి నాగమణి, వై జ్ఞాన మందిరి, బి రాజు, ఎస్ రవి ప్రసాద్ గౌడ్, కే రవి, వీ శాంతకుమారి, సమ్మారావు , గాలయ్య, రంజిత్ కుమార్,ఎస్ మల్లారెడ్డి, జె. శ్రీధర్, సింహాచలం ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ,రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొమ్మాయిగూడెం-చిట్యాల పాత రహదారిని అందుబాటులోకి తేవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



నవతెలంగాణ-రామన్నపేట

దశాబ్దాల తరబడి ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న కొమ్మాయిగూడెం నుండి చిట్యాల వెళ్లే మార్గంను కబ్జా చెర నుండి విడిపించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం హరిహరపుత్ర రైస్‌మిల్లు వెనుకభాగంలో మూసుకుపోయిన కొమ్మాయిగూడెం-చిట్యాల రహదారిని గ్రామ నాయకత్వంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు వ్యర్థనీటితో భూగర్భ జలాలతో పాటు పరిసర ప్రాంతాలను కలుషితం చేసిన వారిపై రెవెన్యూ అధికారులు చర్య తీసుకొని బాటను కొమ్మాయిగూడెం గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. గ్రామ ఏర్పాటు నుండి తరాతరాలుగా కొమ్మాయిగూడెం గ్రామం నుండి చిట్యాల, నల్లగొండ జిల్లాకేంద్రానికి వెళ్లే ప్రజలకు ప్రధాన రహదారిగా ఉండేదని, బాటను అర్ధాంతరంగా మూసివేయడంతో పరిసర గ్రామాల ప్రజలు రామన్నపేట నుండి తిరిగి రావాల్సి వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో సుమారుగా గ్రామ రెవెన్యూ వ్యవసాయ భూములు 200 ఎకరాల రైతుల భూములు ఉన్నాయన్నారు. ఈ బాటను హరిహరపుత్ర రైస్ మిల్లు యాజమాన్యం భూమిని కొనుగోలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని బాటను బంద్ చేసి రైతులను, గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైస్‌మిల్లు నుండి వచ్చే వ్యర్థ మురికి నీటిని అలాగే వదిలేయడంతో పెద్ద మురికికూపంగా మారి, చుట్టూరా ఉన్న బావులు భూగర్భజలాలు కలుషితమై రైతులపై, పశువులపై, గొర్రెలు, మేకలపై ప్రభావం చూపుతుందన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి ఈవిషయంపై తగు విచారణ జరిపి, గ్రామ ప్రజలకు బాటను అందుబాటులోకి తీసుకువచ్చి, కాలుష్యం నుండి కాపాడాలని అన్నారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర కాటమయ్య, బెల్లి మల్లయ్య, అంతటి సత్తయ్య, పొట్లచెరువు నాగయ్య, ఎర్ర రవీందర్, తీర్పాల మల్లయ్య, శానగొండ రాము, గుణగంటి మల్లేశం, తండా సోమేశ్, జల్లెల మల్లేశం, మచ్చ నరేష్, ఆకిటి మల్లేశం, మన్యం శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎం. కృష్ణారెడ్డి తెలిపారు.సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.31వ తేదీ రాత్రి 10 గం నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని,డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా,ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని అన్నారు.మద్యం దుకాణాలు, వైన్ షాప్స్ రాత్రి 12.00 గంటల వరకు బార్స్, రెస్టారెంట్స్ రాత్రి 1.00 గంట వరకు ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడం, లైసెన్స్ రద్దు చేయడం, బైండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆర్కెస్ట్రా, డీజేలు,మైకులు ఉపయోగించడం,బాణసంచా పేల్చడం నిషేధం అని నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురీ కృష్ణ బొమ్మగానీ రాజు మాట్లాడుతూ గత 21 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వెంటనే స్పందించి సమగ్ర శిక్షా ఉద్యోగుల యొక్క ప్రధాన డిమాండ్ అయిన రెగ్యులర్ నీ నెరవేర్చాలని కోరారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు మా మద్దతుగా మా పనులు చేయకుండా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి, కోశాధికారి పుష్పలత, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో బాగా కృషి చేశాం

గతంతో పోలిస్తే ఈసారి నేరాలు కొంతమేర తగ్గాయి

జిల్లా పోలీసు వార్షిక నివేదికను వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో ఈ సంవత్సరం బాగా పని చేశామని యస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పోలీసు వార్షిక నివేదికను ఆయన వెల్లడించారు. జిల్లాలో 2023తో పోలిస్తే 2024లో నేరాలు కొంతమేర తగ్గుదల ఉందన్నారు. ఈ సంవత్సరం డయల్ 100 కు ఫోన్ కాల్ ద్వారా 34,950 ఫిర్యాదులు రాగా సగటున 6 నిమిషాల్లో బాధితులకు పోలీసు సేవలు అందించారని చెప్పారు. 2023లో 7,244 కేసులు నమోదు కాగా 2024లో 7,178 కేసు నమోదయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను జూలై నెల నుండి జిల్లాలో అమలు చేస్తున్నామని ఇప్పటివరకు కొత్త చట్టాల క్రింద 3,513 కేసులు నమోదు చేశామన్నారు. సైబర్ మోసాలు పెరుగుతున్నాయన్నారు. సైబర్ మోసాల ద్వారా మోసానికి గురైన రూ.7.83 కోట్ల నుండి సుమారు రూ.40 లక్షల వరకు బాధితులకు రిఫండ్ చేశామని పేర్కొన్నారు. 1.16 కోట్ల రూపాయలను బ్యాంక్‌లలో హెూల్డ్ చేయించామని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా పెంచడం జరిగిందని చెప్పారు. 38 గంజాయి కేసుల్లో 318 కేజీల గంజాయిని సీజ్ చేసి 135 మందిని జైలుకు పంపించామని పేర్కొన్నారు. ప్రజా పంపిణీకి చెందిన బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఈ ఏడాది 178 కేసులు నమోదు చేసి 3,200 క్వింటాల బియ్యం సీజ్ చేశామన్నారు. బియ్యం అక్రమ రవాణాకు సంభందించి గతేడాదితో పోలిస్తే 2024లో 160శాతం ఎక్కువగా పీడీఎస్ బియ్యం కేసులు నమోదు చేసి 193 శాతం ఎక్కువగా బియ్యం సీజ్ చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాలో 522 కేసులు బుక్ చేసి 650 మందిని అరెస్ట్ చేశామన్నారు. గేమింగ్ యాక్ట్ సంబంధించి 54 కేసులు నమోదు చేసి 313 మందిని అరెస్ట్ చేశామన్నారు. వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ 236289 ఈ చాలన్ కేసులు నమోదు చేసి 7.53 కోట్ల జరిమానా విధించినట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకపోయినా డామేజ్ అయిన దానికి సంబంధించి 11,321 కేసులు నమోదు చేసి 26 లక్షల 64 వేల రూపాయలు జరిమానా వేశామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 12,940 మందిపై కేసులను నమోదు చేసి 66 లక్షల 97 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో గత సంవత్సరం 122 తీవ్రమైన నేరాలు నమోదు కాగా ఈ సంవత్సరం 36శాతం పెరిగి 167 కేసులు నమోదయ్యాయని చెప్పారు. వీటిలో 90 శాతం చేదించి నేరాలకు పాల్పడిన వారిని రిమాండ్ కు తరలించామని తెలిపారు. దొంగతనాలకు సంబంధించి ఈ సంవత్సరం 536 కేసులు నమోదయాయని వీటిలో 338 కేసు చేదించి 2 కోట్ల 20 లక్షలు సొమ్ము రికవరీ చేశామన్నారు. వివిధ రూపాల్లో పోగొట్టుకున్నటువంటి మొబైల్స్ సంబంధించి 1780 ఫిర్యాదులు రాగా అందులో 1140 (65శాతం) మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. నేరాల్లో శిక్షల అమలుకు సంబంధించి ఈ సంవత్సరం 1082 కేసులు వాదనకు రాగా 32 కేసుల్లో 24 మందికి జైలు శిక్షలు అమలు అయ్యాయని తెలిపారు. లోక్ అదాలత్‌లో 38,298 పెట్టీ కేసులను పరిష్కరించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గత సంవత్సరం 573 కేసుల్లో 257 మంది మరణించగా ఈ సంవత్సరం 609 కేసుల్లో 262 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. ఈ సంవత్సరం షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 165 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 2023 నందు షీ టీమ్స్‌కి 141 ఫిర్యాదులు రాగా ఈ సంవత్సరం ఫిర్యాదులు తగ్గి 75 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. 135 ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. షీ టీం సిబ్బంది ప్రజల్లో తిరుగుతూ 98 పెట్టి కేసులను నమోదు చేశారని తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా 132 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి 81 కేసుల్లో వైద్య సదుపాయము అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు, లేబర్ అడ్డాలు, హెూటల్స్, లాడ్జిలు, షాప్స్ నందు పనిచేస్తున్న 236 మంది బాలురులను 43 మంది బాలికలను సంరక్షించడం జరిగిందని తెలిపారు. మహిళా కేసులకు సంబంధించి గత సంవత్సరం 5,503 కేసులు నమోదు కాక ఈ సంవత్సరం 557 కేసులు నమోదయ్యాయని చెప్పారు. హరాస్మెంట్ కేసులు అత్యాచారం కేసులు పెరిగాయని తెలిపారు. పోలీసు ప్రత్యేక చర్యల వల్ల ఈ సంవత్సరం ఈవ్ టీజింగ్ కేసులు 18 శాతం తగ్గాయన్నారు. సమాజంలో గొడవలకు, నేరాలకు పాల్పడతారని భావించి ముందస్తుగా 344 కేసుల్లో 1888 మంది అనుమానితులను బైండోవర్ చేశామని తెలిపారు. సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ గత సంవత్సరం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో 240 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. 2024 సంవత్సరం నందు 360 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో ఏయస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీ రవి పాల్గొన్నారు.

హాస్టల్ లోని కంప్యూటర్, ప్రింటర్ మాయం చేసిన వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక బాలికల ఎస్సీ వసతీ గృహంలో ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్, ప్రింటర్‌లను మాయంపై విచారణ జరిపి హాస్టల్ వార్డెన్ రాజాలు బాయిపై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి బాలికల వసతి గృహంకు అందజేసిన కంప్యూటర్లు, ప్రింటర్ సామాగ్రిని ఈనెల 12న కారులో తరలించి, మాయం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు అందకుండా చేస్తున్న వార్డెన్ పై అధికార యంత్రాంగం కఠినమైన చర్య తీసుకోవాలని కోరారు.. గతం నుండి విధులకు సక్రమంగా హాజరు కాకుండా హాస్టల్లో ఉన్న విలువైన వస్తువులతో పాటు వంట వస్తువులు, విద్యార్థులకు ఇచ్చే వస్తువులు విద్యార్థులకు అందకుండా చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మేకల శివకుమార్, బత్తిని సందీప్‌కుమార్, గట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని జనంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ మాధవి, పంచాయతీ కార్యదర్శి రమా దేవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభకు భారీగా తరలిన ఏఐటీయూసీ కార్మికులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పేద ప్రజల, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ తెలిపారు. సోమవారం సీపీఐ శతజయంతి (100 సంవత్సరాల) ఉత్సవాల్లో భాగంగా నల్గొండలోని నాగార్జున కాలేజీ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి ఏఐటీయూసీ కార్మికులు బస్సు, టాటా ఏసీ, బొలెరోమాక్స్ వాహనాల్లో వందలాదిగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.తరలిన వారిలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు గౌరవంతుల శ్రీనివాస్, వల్దాస్ నర్సింహ, స్వామి, బాగాల వసంత, ముంతాజ్ బేగం, రాజమణి, బుచ్చమ్మ, డానియేల్, జగన్, కృష్ణ, స్వామి, గణేష్, సంధ్య, కరుణాకర్, శాంతమ్మ, నిర్మల, లలిత, జయమ్మ బాలమణి, నర్సింహ, మల్లేష్, రాజు, సత్యనారాయణ, పాండు, సత్తయ్య ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద సోమవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు.ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజగం శ్రీనివాసులు , బెజుగం చంద్రశేఖర్, బెజగం సాయి, మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు , మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, డీలర్ రాజా, మార్త జగదీశ్, సంతోష్, పుల్లూరు శ్రీను,, ఇమ్మడి నర్సిములు, పులిగిల్ల శ్రీనివాసులు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రఘునాథ్‌పురంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆద్యక్షులు ఉప్పల సిద్ధిలింగం ఆధ్వర్యంలో నిర్వహించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన దొబ్బల బొందుగుల మల్లయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చాలా మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధమల్ల నరసింహులు, ఠాకూర్ ఉపేందర్‌సింగ్, మొగిలి వెంకటయ్య, గుర్రాల బాలకనకయ్య, చెవిటి ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరాన్ని మంచి కోసం ఆహ్వానిద్దాం

నవతెలంగాణ-మోటకొండూరు

కొత్త సంవత్సరం అనగానే తాగాలి.. తాగి ఊగాలి అనే మనస్తత్వంలోకి నేటి యువత వెళ్ళిపోయిందని, ఆ దారి నుండి పక్కకి వచ్చి నూతన సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో ఆహ్వానించాలని పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ యువతరాన్ని కోరారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. యువతరం కొత్త సంవత్సరాన్ని తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎలా మెరుగుపరుచుకోవాలని, సమాజాన్ని ఏ విదంగా మంచి వైపుకి మార్చాలనే ఆలోచనలతో స్వాగతం పలకాలన్నారు. కొద్ది గంటల మత్తు కోసం ఎన్నో ఏండ్ల భవిష్యత్తును నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబాన్ని అంధకారంలోకి నెడుతున్నారన్నారు.31 పేరుతో ఎలా డబ్బులు దండుకోవాలని చూడడం కాకుండా ప్రభుత్వం నుండి ప్రజలని ముఖ్యంగా యువతరాన్ని కట్టడి చేసే చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కేవలం హైదరాబాద్ లేదా ముఖ్య పట్టణాలకే కాకుండా గ్రామాల్లోకి వెళ్లే రోడ్లపై కూడా నిర్వహించాలన్నారు. గంజాయి విక్రయం పెరుగుతున్న తరుణంలో దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి క్రయవిక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుమార్ డిమాండ్ చేశారు.

సర్వేలో మొరాయిస్తున్న సర్వర్లు

నవతెలంగాణ-మునగాల



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సర్వర్‌లు మొరాయిస్తున్నాయి. గ్రామాల్లో ఇంరమ్మఇండ్ల సర్వే మందకొడిగా సాగుతున్నట్లు సమాచారం. ముమ్మరంగా వ్యవసాయ పనులు, వేసంగిలో నాట్లు కావటంతో దరఖాస్తు దారులు అందుబాటులో వుండని పరిస్థితి దాపురించింది. సర్వే సిబ్బంది ఇల్లిల్లు తిరిగినా తలుపులు మూసి వుంటున్నాయి. సిబ్బంది సర్వేకు వస్తున్నారని ఇండ్లకు అప్లయ్ చేసుకున్న వారు అందుబాటులో వుండాలని గ్రామాల్లో టాంటాం వేయటం కనిపిస్తుంది. కొంత మంది అందుబాటులో వున్నా గ్రామాల్లో సర్వర్ పని చేయ టం లేదని సర్వే సిబ్బంది తెలుపు తున్నారు. వివరాలను పరిశీలించి స్థలం దస్తావేజులు ఫోటో తీసి యాప్‌లో నమోదు చేస్తున్నారు. మండల కేంద్రంలో ఇండ్ల కోసం ప్రజాపాలనలో 1710 మంది అప్లయ్ చేసుకున్నారు. ఇప్పటి వరకు 600 అప్లి కేషన్లను సర్వే చేసినట్లు మునగాల పంచాయతీ కార్యదర్శి టి.చంద్ర శేఖర్ చెప్పారు. మండలంలో 22 గ్రామ పంచాయతీల నుండి మొత్తం 13,072 మంది ఇండ్ల కోసం అప్లయ్ చేసుకున్నారు. సుమారు 8వేల వరకు సర్వే పూర్తయినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఎదైనా నిర్ణీత సమయంలో సర్వే పూర్తవు తుందా లేదా అనే అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వేకు ప్రజలు అందుబాటులో వుం డాలని అధికారులు కోరుతున్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బీసీ విద్యార్థులకు పదివేల ర్యాంకు నిబంధన ఎత్తివేసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల వలే మొత్తం పీజులు ప్రభుత్వం భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం విద్యార్థులు సుహాసిని, అఖిల, సింధు, శ్రావ్య, కావేరి, సిరివెన్నెల,కావ్య, సంధ్య,హిందు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కట్టంగూర్

సమస్యల పరిష్కారం కొరకు ఆశా వర్కర్లు చేపట్టిన బస్సు జాత ముగింపు సందర్భంగా హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు.సోమవారం ఆశా వర్కర్ల సమస్యలను పరష్కరించాలని కోరుతూ మండల వైద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా గత 19 సంవత్సరాలుగా రాష్ట్రంలో వేలాదిమంది ఆశ వర్కర్లుగా పనిచేస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు.ప్రభుత్వాలు వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశల సమస్యలు పరిష్కరించే అంతవరకు సిఐటియు ఉద్యమాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి తవిటివెంకటమ్మ, ధనలక్ష్మి, రేణుక, జానకి ,శ్రీదేవ, సునీత, రజిత, రేణుక పాల్గొన్నారు.

రక్తదానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినట్టే

నవతెలంగాణ-రామన్నపేట

రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామని ఎస్ఐ పి మల్లయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గురు హాస్పిటల్ వద్ద మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా 40 మంది యువకులు రక్తదానం చేశారు. 40మంది వివిధ గ్రామాల యువకులు రక్తదానం చేసినట్లు గురు హాస్పిటల్ నిర్వాహకులు కళ్లెం సైదులు, వినయ్, రాంప్రసాద్, మాతృదేవోభవ పితృదేవోభవ వ్యవస్థాప అధ్యక్షులు కుర్మేటి నవీన్‌కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి, వేముల సైదులు, మేడి రాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

సర్వీస్‌రోడ్డు పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని సీపీఐ(ఎం) ఎల్లారెడ్డిగూడెం శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్డు పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ మూడునెలల క్రితం సర్వీస్ రోడ్డు పనులు మొదలు పెట్టారని, వాటర్ లైన్ గాని, డ్రైనేజీ గాని పూర్తిగా తొలగించారని తెలిపారు. పనులు మాత్రం నత్తనడక నడుస్తున్నాయి పైప్ లైన్ దెబ్బతినడంతో ఇక్కడ ఉన్న ఇందిమ్మ కాలనీవాసులకు నీళ్లు సరఫరాగాక నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, అంతటి సత్యనారాయణ, వడ్డేపల్లి యాదయ్య, దండు శంకర్, పట్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

కథల పోటీలో రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కథల పోటీలో 'కన్నీళ్లు నవ్వాయి 'అనే కథకు చిట్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వట్టిమర్తి లో ఆంగ్లోపాధ్యాయుడు గా పనిచేస్తున్న పెరుమాళ్ళ ఆనంద్ ద్వితీయ బహుమతి పొందినట్లు ఆయన తెలిపారు. నల్లగొండలో జరుగుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభల సందర్భంగా సోమవారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా నాలుగు వేల రూపాయల నగదు బహుమతి స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులు మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సాహితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, గేయ రచయిత పగిడిపాటి నరసింహ, డా. తండు కృష్ణ కౌండిన్య, సృజన సాహితి ప్రధాన కార్యదర్శి డా. సాగర్ల సత్తయ్య ఆ పాఠశాల హెచ్ఎం పందిరి రమేష్ అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.



రాఘవభారతి గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

మండలంలోని రాఘవాపురం గ్రామంలోని రాఘవభారతి గ్రంథాలయానికి హైదరాబాద్ బుక్‌ఫెయిర్ నిర్వాహకులు సుమారు రూ.25వేల విలువైన పుస్తకాలను సోమవారం హైదరాబాదులో గ్రంథాలయ అధ్యక్షులు వంగాల రమేష్‌కు హైదరాబాద్ బుక్ ఫేర్ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు యాకూబ్, వాసు అందజేశారు.ఈ సందర్భంగా యాకూబ్, వాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలకు సేవలందిస్తున్న గ్రామయువతను అభినందించారు, గ్రంథాలయాల కోసం తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని హామీనిచ్చారు. విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు ఇచ్చిన బుక్‌ఫెయిర్ కమిటీకి రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'జాన్‌పహాడ్‌చెరువు, చెక్‌డ్యాంలను మినీ రిజర్వాయర్‌గా మార్చాలి'

నవతెలంగాణ-పాలకవీడు

కృష్ణా నది వద్ద నూతనంగా నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి, జాన్పాడు చెరువుకు, చెక్‌డ్యాంకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టి రిజర్వాయర్లుగా మార్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాల్వ చివరి భూములైన జాన్ పాడ్ పరిసర ప్రాంత రైతులకు సాగునీరు అందించే విధంగా లిఫ్ట్ ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా జాన్ పహాడ్, చెరువు తండా, కొత్త తండా, కల్మటి తండా, దర్గా ప్రాంత ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామ ప్రజల యొక్క త్రాగునీరు సమస్య తీరాలంటే జాన్ పాడ్ చెరువు, మరియు చెక్ డ్యాంలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువును చెక్ డాం ను నీటితో నింపే విధంగా చర్యలు చేపట్టడం వల్ల తాగునీరు సమస్య పరిష్కారం అవుతుందని రిజర్వాయర్లు ఏర్పాటుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చర్యలు తీసుకుని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో ఉన్న సన్నిధానంలో పట్టణానికి చెందిన వంగవీటి నాగరాజు పద్మ దంపతులు అన్న దాతలుగా వ్యవహరిస్తూ నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

నవతెలంగాణ-చివ్వెంల

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారోజు భాగ్య రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఆయన తండ్రిగారైన కాంగ్రెస్ జిల్లా నాయకులు దారోజు జానకి రాములు జన్మదినం సందర్భంగా జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పరీక్ష సామగ్రి, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మొలుగూరి సునీత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్నమాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపీటీసీ సాగర్, మాజీ వార్డ్ మెంబెర్ రామల్లు,శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.